

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 24 జనవరి 2026 పేజీలు 8


- సర్కారు వద్ద డబ్బే లేనప్పుడు పనులు ఎలా పూర్తి చేస్తారు?
- డాక్టర్ లీడర్ ఏది బెటర్?
- సర్పంచ్ ఎన్నిక ఫలితాల్లో సంతృప్తి ఎంత ?
- కళ్ళ ముందు కనిపిస్తున్న అభివృద్ధి చైర్మన్ గద్దెను ఎక్కిస్తుంది
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డితో సూర్య ముఖాముఖి

## స్టంట్‌లు చేసేందుకు రాలేదు..

# అభివృద్ధి చేసిచూపిస్తున్నాం

రాజకీయ అరంగేట్రంతోనే ఎమ్మెల్యేగా గెలుపొంది రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మనోభావం ఎలా ఉంది ఆయన అనుభవం ఎలా ఉంది అన్న విషయంపై సూర్య ప్రతినిధి ముఖాముఖి

– నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సూర్యన్యూస్:







9 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న నాగర్ కర్నూల్ జూనియర్ కళాశాల భవనానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ



**ప్రశ్న: రెండు సంవత్సరాల పాలన అనుభవం ఎలా ఉంది**

**ఎమ్మెల్యే :** మొన్నటి డిసెంబర్ కు రెండు సంవత్సరాలు పూర్తిచేసుకోవడం జరిగింది. నేను అనుకున్న దానికంటే ఎంతో బాగుంది. ప్రజలు కానీ పాలన కానీ పట్టణ గ్రామ ప్రజలందరూ కూడా చాలా మంచి ఆశీర్వాదాలతో నన్ను అభినందిస్తున్నారు ఎందుకంటే వారి కోరిక మేరకు ప్రతి ఒక్కరి పట్ల సోషల్ జస్టిస్ అనేవిధంగా పార్టీపరంగా గాని వ్యక్తిగతంగా గాని వ్యవహరిస్తున్నందుకు అందరు సంతోషంగా ఉన్నారు.

**ప్రశ్న:– కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన మీరు ఈ రెండు సంవత్సరాల్లో నేర్చుకున్నది ఏంటి?**

**ఎమ్మెల్యే:**– నా ప్రొఫెషన్ షన్ డాక్టర్ నుంచి ఇందులోకి వచ్చిన తర్వాత ప్రజలతో రోజు కలవడం జరుగుతుంది .గతంలో లిమిటెడ్ గా మాత్రమే ప్రజలతో కలిసేవాడిని అవసరం ఉన్న వ్యక్తులు మాత్రమే నా దగ్గరికి వచ్చేవారు. ప్రస్తుతం కలుస్తున్న వారిలో ఒక్కొక్కరు ఒక్కో విధమైన వ్యక్తులను కలవడం జరుగుతుంది ఈ రెండు సంవత్సరాల్లో మంచిఅనుభవం కలుగుతుంది. ఎందుకంటే ప్రజలు నన్ను ఆదరించడం సలహాలు ఇవ్వడం కొన్ని ఇబ్బందులు పడ్డప్పటికీ దానివల్ల ఎంతో నేర్చుకునే అవకాశం నాకు దక్కింది. ఏ మనిషి మరొకరు లా ఉండరు వారి అవసరాలు వారి కోరికలు ఎలా ఉంటాయో తెలుసుకుని ఆ విధంగానే నడుచుకో వడం జరుగుతుంది. ఇది ఒక కొత్త రకమైన అనుభవం

**ప్రశ్న:– డాక్టర్ లీడర్ ఈ రెండింటి మధ్య తేడా ఏంటివీటిలో ఏది బెటర్**

**ఎమ్మెల్యే:**– వందశాతం లీడర్ బెటర్ ఎందుకంటే డాక్టర్‌గా సేవ చేయాలంటే ఒకపరిధిలో మాత్రమే చేయగలవు. తమ దగ్గరికి వచ్చిన వారికి మాత్రమే సేవ చేయగలుగుతాం కానీ లీడర్‌గా గ్రామ గ్రామానికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని వారి సమస్యలు పరిష్కరించే అవకాశం కలుగుతుంది. నన్ను ఎన్నుకున్నది రెండున్నర లక్షల మంది ఒక డాక్టర్‌గా వారి అవసరం ఉన్నవాళ్లు నొప్పి ఉన్నప్పుడు, బాధ ఉన్నప్పుడు మాత్రమే వస్తారు కానీ ఒక లీడర్‌గా అందుకు పూర్తిగా భిన్నంగా ఉంటుంది ప్రతిగ్రామం వాడ నియోజకవర్గానికి అవసరం ఉన్న ప్రతి ఒక్కరూ వారి సొంత అవసరాలకు కూడా లీడర్ దగ్గరికి వెళ్తారు ఆ సమస్యను పరిష్కరించి వారికి సేవ చేసే అవకాశం లీడర్‌గా లభిస్తుంది. ప్రజల్లో ఉండి సేవ చేయాలనుకుంటే డాక్టర్ కన్నా లీడర్ బెటర్.

మిగతా 2లో



మూడు కోట్ల వ్యయంతో నాగనూలు చెరువు సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

# ఎన్నికల నిర్వహణలో ఆర్‌వోల పాత్ర కీలకం

### – జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేటటౌన్ సూర్యన్యూస్:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఆర్‌వోల పాత్ర కీలకం అని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. త్వరలో జరగబోయే మున్సిపల్ఎన్నికల సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నారాయణపేట, మద్దూరు మున్సిపాలిటీ లకు సంబంధించిన ఆర్‌వో, ఏఆర్‌వోలకు మాస్టర్ ట్రైనర్లతో ఎన్నికల నిర్వహణ పైశిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూలు ఏ క్షణమైనా వెలువడే అవకాశం ఉందని, ఎన్నికల నిర్వహణ కోసం మనమంతా సిద్ధంగా ఉండాలని సూచించారు.ఆర్‌వోలు శిక్షణలో చెప్పిన అంశాలన్నిటిపై పూర్తి స్థాయిలో అవగాహన కల్గి ఉండాలన్నారు. నామినేషన్ల నుంచి మొదలుకుని స్క్రూటినీ, విత్‌డ్రా, అభ్యర్థుల తుది జాబితా, పోలింగ్, చివరగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల కమీషన్ నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలని ఆమె ఆదేశించారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి



**ఆత్మకూరు /సూర్యన్యూస్:** ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర పశుసంవర్తక క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి శంకుస్థాపన చేశారు. పరమేశ్వరస్వామి చెరువుకట్టపై, చెరువు సుందరీకరణకు 80 లక్షలు, మరియు రోడ్డు విస్తరణ పనులకు మూడు కోట్ల 14 లక్షల రూపాయలతో నిర్మించబోయే పనులకు శంకుస్థాపన చేశారు. వనపర్తి ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఎమ్మార్వో షేక్‌చాంద్‌పాషా, ఎంపీవో శ్రీరామ్ రెడ్డి, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, యువజన నాయకులు తులసిరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగిలి శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాడి కృష్ణమూర్తి, మాజీ ఎంపిటిసి శారద శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణత శాతం మెరుగుపరచాలి

- లక్ష్యానికి పేదరికం,ఆర్థిక పరిస్థితి అడ్డు కాదు : పేరెంట్
- టీచర్స్ మీటింగ్‌లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్,సూర్యప్రతినిధి:** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో బాగా చదివి ఉత్తీర్ణతా శాతం మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి విద్యార్థినిలకు సూచించారు.శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పి.టి.ఎం)లో ముఖ్యఅతిథిగా పాల్గొంటూ, విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్మీడియట్ దశవిద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైనదని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షలకు నెలసమయం ఉందని,విద్యార్థిని లు టెన్షన్ లేకుండా ఆత్మ విశ్వాసం తో ప్రశాంతంగా పరీక్షలు రాయాలని అన్నారు. 9,10 వ తరగతి వార్షిక పరీక్షల్లో 90 శాతం,నూరు శాతం ఫలితాలు వస్తే ఇంటర్మీడియట్ వచ్చే వరకు ఉత్తీర్ణత శాతం తగ్గుతుందని అన్నారు.

మిగతా 2లో

## ఘనంగా వసంత పంచమి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** వసంత పంచమని పురస్క రించుకొని వనపర్తి అయ్యప్ప స్వామి సరస్వతి మాత దేవాలయంలో అక్షరాభ్యాసం నిర్వహించారు.వసంత పంచమి సందర్భంగా వనపర్తి నలమూలల నుంచి అక్షరాభ్యాసం కొరకు చిన్నారుల తల్లిదండ్రులు భారీ ఎత్తున తరలివచ్చారు. అందుకు తగ్గట్టుగా వనపర్తి అయ్యప్ప స్వామి దేవాలయం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఆలయ అధ్యక్షులు, ముత్తు కృష్ణ ప్రధాన కార్యదర్శి కృష్ణ సాగర్, నరేందర్, పాపిరెడ్డి, అనిల్, కొండా ప్రకాష్. కె.వి.ఆర్, బాల్రెడ్డి ,నాగరాజు శ్రీనివాసులు, చందు. రాంచందర్ ఆలయ ప్రధాన పూజారి రమేష్ శర్మ సిద్ధాంతి, కిరణ్. మేనేజర్ మల్లికార్జున స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాలు



**చిన్నంబావి / సూర్య మేజర్ న్యూస్ :** చిన్నంబావి మండలం కేంద్రంలో ఈరోజు రోడ్డు భద్రత వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా వివేకనంద హై స్కూల్ విద్యార్థులచే ర్యాలీగా నిర్వహించి వాల్మీకి చౌరస్తాలో విద్యార్థులు పోలీసు అధికారులు పాల్గొని అనంతరం విద్యార్థులకి మరియు ప్రజలకి రోడ్డు భద్రత గురించి మీ తల్లిదండ్రులుకు ఇంటి నుండి బయటకు వెళ్లే సమయంలో మీ తండ్రికి బైక్ నడిపే సమయంలో హెల్మెట్ ధరించమని చెప్పండి అలాగే కారు డ్రైవ్ చేస్తున్న సమయంలో సీటు బెల్టు పెట్టుకుని డ్రైవ్ చేయమని చెప్పండి అలాగే డ్రింక్ (మద్యం సేవించి) చేసి బండి నడపద్దని మీ పేరెంట్స్ కు వివరించండి అలాగే ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయవద్దని తెలియజేయండి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని విద్యార్థిని విద్యార్థులకు పోలీసు అధికారులు తెలియజేశారు అదేవిధంగా విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి విద్యార్థులకు కొన్ని ప్రశ్నలుకు సమాధానాలు భద్రత గురించి తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో పోలీస్ అధికారులు మహేశ్వర్. కృష్ణ .అనిత మరియు స్కూల్ టీచర్స్ లింగస్వామి.రాజు .అలెగ్జాండర్ మరి స్కూలు విద్యార్థిని విద్యార్థులు ప్రజలు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## మునిసిపాలిటీ నూతన కమిషనర్ గా రామానుజులరెడ్డి



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** మహబూబ్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా పి.రామానుజుల రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రామానుజుల రెడ్డి జిఎచ్ఎంసి నుండి మహబూబ్ నగర్ కు బదిలీ అయ్యారు. గతంలో మునిసిపల్ కమిషనర్‌గా పనిచేసిన మహేష్ రెడ్డి జిఎచ్ఎంసికి బదిలీ పై వెళ్లారు.త్వరలో నిర్వహించబోయే మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల నిర్వహణను కార్యాలయం సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతానని రామానుజుల రెడ్డి అన్నారు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణత శాతం మెరుగుపరచాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ కళాశాలలు “ది బెస్ట్ అని”మంచి విద్యార్హతలు, అనుభవంకల ఉపాధ్యాయులు ఉన్నారని,మంచిగా చదివి పరీక్షలు రాయండి అని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో చదువుకొని ఎంతోమంది ఐ.ఏ.ఎస్.,ఐ.పి.ఎస్. అధికారులుగా పని చేస్తున్నారని తెలిపారు.విద్యార్థులను వారి లక్ష్యం,భవిష్యత్ లో ఏమవుతారని అని అడిగారు.విద్యార్థిని లు,ఐ.ఏ.ఎస్.,డాక్టర్ లు,నర్సింగ్ చదువుతామని సమాధానం చెప్పారు.విద్యార్థినిలు భవిష్యత్ లో ఉన్నత ఉద్యోగాలు, వ్యాపారం, పరిశ్రమలు స్థాపించి పారిశ్రామిక వేత్తలుగా తమ లక్ష్యం నెరవేర్చుకొనేలా కృషి చేయాలని అన్నారు. తమ లక్ష్యంకు పేదరికం, ఆర్థిక పరిస్థితి అడ్డు కాకూడదని అన్నారు. తమ చుట్టూ జరుగుతున్న విషయాలను తెలుసుకొనేందుకు పత్రికలు చదవడం, జనరల్ నాలెడ్జ్ పెంచుకోవాలని అన్నారు చదువుతో పాటు ఆటల్లో పాల్గొనాలని, మంచి ఆహారం తీసుకోవాలని జాగ్రత్తలు తెలిపారు. పేరెంట్స్ టీచర్ సమావేశాల ద్వారా విద్యార్థినుల విద్యా ప్రగతి, పాఠ్యాంశాల అవగాహన, పిల్లలకు ఎదురయ్యే సమస్యలను తల్లిదండ్రులు తెలుసుకునే అవకాశం కలుగుతుందని కలెక్టర్ అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క బలాలు, బలహీనతలను తల్లిదండ్రులకు వివరించడంతో, పిల్లల మానసిక, శారీరక, విద్యా అభివృద్ధికి అవసరమైన సరిదిద్దు చర్యలు తీసుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి, కళాశాల ప్రధానోపాధ్యాయురాలు కౌసర్ జహాన్, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, తల్లి తండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసిచూపిస్తున్నాం

(మొదటిపేజీ తరువాయి)

***ప్రశ్న : - ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత వచ్చిన మొదటి ఎన్నికలు సర్పంచ్ ఫలితాలు సంతృప్తినిచ్చాయా?***

**ఎమ్మెల్యే :-** వంద శాతం సంతృప్తినిచ్చాయి. సర్పంచ్ ఎన్నికలు పార్టీ సింబల్ మీద ఉండవ. చాలామంది ఆశవాదులు ఉంటారు మనం చెప్పినా గ్రామాల్లో వారి ఉనికి కోసం పోటీ చేస్తారు. ఎమ్మెల్యే ఎలక్షన్ల కన్నా ఓవరాల్ పర్సంటేజీ ఓట్లు కాంగ్రెస్ పార్టీకి ఎక్కువగా వచ్చాయి 63 శాతం సర్పంచులను మనం గెలుచుకోవడం జరిగింది అక్కడక్కడ కొన్ని ఇబ్బందులు రెబెల్స్ వల్ల ఓడిపోవడం జరిగింది అయినా ఇబ్బంది ఏమీలేదు అందరూ కూడా మన దగ్గరే ఉన్నారు.





235 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 650 పడకల ఆసుపత్రి భవన్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి.

***ప్రశ్న:- సర్పంచి ఎన్నికల్లో అనుకున్న స్థాయిలో ఫలితాలు సాధించలేకపోయారన్నటాక్ పై మీరేమంటారు***

**ఎమ్మెల్యే :-** అవతలి పార్టీ వారికి ఎటువంటి స్లోగన్ లేదు వాళ్లు పది సంవత్సరాలు చేసిన అవకతవకలు గాని, ప్రజలను ఇబ్బంది పెట్టడం గాని అవన్నీ కూడా తట్టుకోలేక ఈరోజు ప్రజా పాలన రేవంత్ రెడ్డి పాలనలో నాకు ఇక్కడ ప్రజలు అవకాశం ఇచ్చారు. పట్టణంలో వందల కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయడం జరిగింది ముఖ్యంగా పట్టణంలో రూ.55 కోట్లు తో చేసిన రోడ్లు, డ్రైన్లు కనిపిస్తున్నాయి ఈ అభివృద్ధి చూసి ఓర్వలేక వాళ్ళు చేసే దుష్ప్రచారం తప్ప ఎలాంటి సమస్య లేదు

***ప్రశ్న :- ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో ఎన్ని స్థానాలు టార్గెట్‌గా పెట్టుకున్నారు చైర్మన్ సాధిస్తాం అన్న నమ్మకం ఉందా?***

**ఎమ్మెల్యే : -** చైర్మన్ అన్నది నూటొక్కా శాతం గెలుచుకుంటాం ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు .మేము పట్టణంలో చేసిన అభివృద్ధి, వైద్యం విద్య అని గెలిచినప్పటి నుండి ఏదైతే స్లోగన్ ఇస్తున్నామో దానికి అనుగుణంగానే పిల్లలకు స్కూల్లో అదనపు గదులు గాని వారికి సంబంధించిన ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుంది. నాగర్ కర్నూల్ పట్టణంలో 90 శాతం సిసి రోడ్లు పూర్తి కావడం జరిగింది ఎస్ టి పి కూడా 25 కోట్లతో దాదాపు దగ్గర పడింది, డ్రైనేజీ కూడా ప్రతి కాలనీలో పూర్తికావచ్చింది ఈ రెండు సంవత్సరాల్లో. అభివృద్ధి కండ్ల ముందు కనిపిస్తుంది. వంద గెలుస్తాం 90 నుండి 95 శాతం స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుంది .ఎవరు ఎన్ని దుష్ప్రచారం చేసిన నాటకాలు ఆడిన మేము మాత్రం మున్సిపాలిటీ కైవసం చేసుకుంటాం.

***ప్రశ్న:- పార్టీ కోసం కష్టపడే వారికి అవకాశాలు అన్న మీరు మున్సిపాలిటీలో ఆ మాట నిలబెట్టు కుంటారా. మీ ఎన్నికల్లో కానీ పార్టీ కానీ మీకు అండగా ఉన్న వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలకు మీ సమాధానం ఏంటి ?***

**ఎమ్మెల్యే :-** రాజకీయంగా నాకు అండగా ఉన్నవారికి పదవులు కొంచెం ఆలస్యంగా రావచ్చు కానీ తప్పకుండా వారిని నేను చూసుకుంటాను. వెనువెంటనే అందరికీ రావాలంటే పదవులు ఉండాలి అవకాశాలు రావాలి, వారిని నేనెప్పుడూ మర్చిపోను మీరంతా చూస్తూనే ఉన్నారు 40 సంవత్సరాలుగా మా నాన్నగారు ఎమ్మెల్యే కోసం నాలుగు సార్లు పోటీ చేసి ఓటమి పాలయ్యారు ఇప్పుడు అవకాశం వచ్చింది. అవకాశం కోసం వేచి ఉండాలి నాకు అండగా ఉన్న వారికి తప్పకుండా అవకాశం కల్పిస్తా ఈ విషయంలో ఎలాంటి అపోహలు వద్దు.

***ప్రశ్న:- స్వచ్ఛమైన పారదర్శకమైన పాలన అందిస్తామన్న మీరు ఈ రెండు సంవత్సరాలలో ఆ మాట నిలబెట్టుకున్నట్లేనా?***

**ఎమ్మెల్యే :-** వంద శాతం ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటున్నాం. మేము వచ్చిన తర్వాత మా వైపు నుంచి పోలీస్ స్టేషన్లో కచ్చితంగా అరెస్టు చేయాలని, కేసులు పెట్టాలని ఇబ్బంది పెట్టాలని పోలీస్ స్టేషను వాడుకోలేదు. వ్యాపారులు కూడా స్వేచ్ఛగా వారి వ్యాపారాలు వారు చేసుకుంటున్నారు గతంలో ఎవరు ఎలాంటి దాడులు చేస్తారని భయపడేవారు కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదంటూ వ్యాపారులు చాలామంది తనకు చెప్పడం జరుగుతుంది. అందరూ మంచిగా ఉండాలి నాగర్కర్నూల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలే ప్రజలు కూడా ప్రశాంతంగా, సంతోషంగా ఉండాలనీ ప్రయత్నిస్తున్నాం అదేవిధంగా జరుగుతుంది.

***ప్రశ్న:-మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కొత్తగా పార్టీలో చేర్చుకుంటున్న వారిలో కొందరిపై పలు ఆరోపణలు ఉన్నాయి అలాంటి వారివల్ల మీకు మచ్చ ఏర్పడే అవకాశాలు ఉండవా?***

**ఎమ్మెల్యే :-** రాజకీయాలు అన్నప్పుడు అన్ని వర్గాల వారు అన్ని రకాల వారు ఉంటారు. మనం వెళ్లి ఏ ఒక్కరిని పార్టీలోకి రమ్మని అడిగింది లేదు వారి వారి వార్డులలో,పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి చూసి దానికి ఆకర్షితులై మాత్రమే పార్టీలోకి స్వచ్ఛందంగా వస్తున్నారు. గెలుపు గుర్రాలను కచ్చితంగా తీసుకుంటాం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమంలో వారిని భాగస్వామ్యం చేస్తాం. గతంలో పరిస్థితులను బట్టి వారు అలా చేసి ఉండొచ్చు ఇక్కడి పరిస్థితిని బట్టి వారిలో మార్పు వచ్చే అవకాశాలు లేకపోలేదు కదా

***ప్రశ్న:- పదేపదే వెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు అంటూ శంకుస్థాపనలు చేస్తున్నారు ప్రభుత్వం వద్ద డబ్బే లేదని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించారు ఈ పరిస్థితుల్లో శంకుస్థాపనలు చేస్తున్న పనులను ఎలా పూర్తి చేస్తారు ? ఇది మీ పొలిటికల్ స్టంట్ అనుకోవచ్చా?***

**ఎమ్మెల్యే :-** మీరు అడిగే ప్రశ్న రాజకీయ స్టంట్ అన్నది హాస్యాస్పదంగా ఉంది ఎందుకంటే మేము రాజకీయాల్లోకి వచ్చింది స్టంట్ లు చేయడానికి కాదు మీరు పట్టణంలో చూస్తూనే ఉన్నారు 90 శాతం రోడ్లు మేమే వేసాం ఏ పెద్ద ప్రాజెక్ట్ అయినా టెండర్ ప్రాసెస్ ,వర్క్ ప్రాసెసింగ్ ఉంటుంది .మెడికల్ కాలేజీ టెండర్ అయింది పనులు కూడా మొదలు పెట్టేందుకు కాంట్రాక్టర్ సిద్ధంగా ఉన్నారు. సిరసవాడ బ్రిడ్జి కూడా టెండర్ అయిపోయింది పనులు మొదలు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ కూడా టెండర్ పూర్తయి కాంట్రాక్టర్లు వచ్చి స్థలం కొలతలు వాళ్ళ ప్లానింగ్ చూసుకుంటున్నారు పెద్ద ప్రాజెక్టులు అంటే 20 కోట్లు 200 కోట్లు అన్నప్పుడు దానికి కొంత ప్రాసెసింగ్ ఉంటది. శాఖ పరంగా ఎక్కడ డబ్బులు ఉన్నాయో అక్కడ మంజూరులు చేయించాం ఫైనాన్షియల్ క్లియరెన్స్ అయిన తర్వాతనే జీవోలు తీసుకువచ్చాం ఈ రెండు సంవత్సరాలుగా ఏఏ పెద్ద ప్రాజెక్టులో ప్రయత్నించాము అవన్నీ పనులు ప్రారంభమవుతున్నాయి. ఈ టర్మ్ ఇంకా మూడు సంవత్సరాలు ఉంది ఇంకా ఎన్నో పెద్ద పెద్ద ప్రాజెక్టులు తీసుకువచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం, వాటికి కూడా ఫైనాన్షియల్ క్లియరెన్స్ రాగానే మీకు ఆ వివరాలు వెల్లడిస్తాం .

***ప్రశ్న:- మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పట్టణ ప్రజలకు మీరేం చెప్పదలుచుకున్నారు? వారి నుండి ఏం కోరుకుంటున్నారు?***

**ఎమ్మెల్యే :-** పట్టణ ప్రజలు రెండు సంవత్సరాలుగా అభివృద్ధిని చూశారు మీ మీ కాలనీలలో రోడ్లు ఇందిరమ్మ ఇండ్లు చూస్తున్నారు అతి త్వరలో నాగర్ కర్నూల్ కు మంచి ఇంటర్నేషనల్ స్టేడియం మంజూరు కాబోతుంది. పట్టణం దగ్గరలో పాలిటెక్నిక్ ఐటిఐ కళాశాలకు దరఖాస్తు చేయడం జరిగింది 550 పడకల ఆసుపత్రి ప్రారంభం కాబోతుంది రెండు సంవత్సరాలలో ఎన్నో తీసుకువచ్చాం మీ ఆశీర్వాదాలు ఉండాలి మున్సిపల్ ఎన్నికల్లో మిమ్మల్ని గెలిపించండి నాగర్ కర్నూల్ పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రంలోని పాపులర్ అండ్ వెల్ డిజైన్ నగరంగా తీర్చి దిద్దుతాం.

## విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెరగాలిలి : జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శ్రీనివాస్



**చిన్నచింతకుంట, సూర్యన్యూస్ :** గ్రామస్థాయిలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే సీఎం కప్ ను నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ పోటీలను ఆయన ప్రారంభించారు ఈ పోటీల్లో కస్తూర్బా గాంధీ పాఠశాల తో పాటు 8 గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు గ్రామస్థాయి క్రీడ పోటీలలో కబడ్డీ వాలీబాల్ ఖో ఖో పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీయడమే కాకుండా ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. ఈ పోటీల్లో చక్కటి ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల కు ఈనెల 28న క్రీడాపోటీలను నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కె ఎల్లన్న, ఎంపీడీవో లక్ష్మీ నరసింహులు ,ఎంఈఓ పి మురళీకృష్ణ, గ్రామ ఉపసర్పంచ్ భూలక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కవిత, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాకేష్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, పి ఈ టి లు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో ఆర్వోల పాత్ర కీలకం

(మొదటిపేజీ తరువాయి)

అసెంబ్లీ, పంచాయితీ ఎన్నికలలో పని చేశాం.. మాకు అన్ని తెలుసు అనే ధీమా లేకుండా ఏమీ తెలియదు అని శిక్షణలో మాస్టర్ ట్రైనర్లు చెప్పినవన్నీ శ్రద్ధగా వినాలన్నారు. ఏమైనా సందేహాలుంటే ట్రైనర్ లను అడిగి నివృత్తి చేసుకోవాలని ఆమె సూచించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కు సంబంధించి ఇచ్చిన హ్యాండ్ బుక్ ను పూర్తిగా చదవాలని, అప్పుడే అన్ని విషయాలపై అవగాహన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రామచందర్ నాయక్, డిపివో సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నర్సయ్య పాల్గొన్నారు.

## ముగిసిన సర్పంచుల శిక్షణ



**ఇటిక్యాల సూర్య న్యూస్:** ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదవ బెటాలియంలో నిర్వహించిన సర్పంచుల శిక్షణ ముగిసింది. ఈ సందర్భంగా మల్దకల్ గట్టు మండలాల సర్పంచులకు శనివారం ట్రైనింగ్ ఆఫీసర్ మానవపాడు ఎంపీడీవో రాఘవ గ్రామ సర్పంచులకు గ్రామాభివృద్ధి వారి విధివిధానాలపై శిక్షణ ఇచ్చారు. గ్రామపంచాయతీ రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆయన కోరారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బీజేపీ నాయకులు



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో శుక్రవారం సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. మండల బీజేపీ అధ్యక్షులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్. రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్?ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అక్షర రూపంలో ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. నిరంతరం వార్తా సేకరణలో నిమగ్నమయ్యే పాత్రికేయ మిత్రుల సేవలు అభినందనీయమని పేర్కొంటూ, విలేకరులందరికీ ప్రజల తరపున మరియు తమ పార్టీ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భగత్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ప్రదీప్ స్వామి, రాజశేఖర్, సూర్య దినపత్రిక విలేకరి ఆనంద్ రాజు మరియు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రాలను తనిఖీ చేసిన ఈ డిస్టిక్ మేనేజర్ శివ



**ధరూరు సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని మీసేవ కేంద్రాలను శాశ్వత ఆధార్ సెంటర్ ను శుక్రవారం నాడు ఈ డిస్టిక్ మేనేజర్ శివ ఆకస్మికంగా తనిఖీ చేశారు మీ సేవ కేంద్రం ద్వారా నిర్వహణ పరిశుభ్రత సాంకేతిక వసతులు సిబ్బంది ప్రవర్తన సేవల వేగం వంటి అంశాలను వారు సమగ్రంగా పరిశీలించారు కేంద్రాలకు వచ్చే ప్రజల సమర్పిస్తున్న దరఖాస్తులు ముఖ్యంగా ఆదాయ ధ్రువ పత్రాలు కుల దృవపత్రాలు రేషన్ కార్డు జననం మరణ ధ్రువపత్రాలు వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించిన దరఖాస్తులు వాటి ప్రొజెడింగ్ స్థితిని తనిఖీ చేశారు మీసేవ ఆపరేటర్లు ప్రభుత్వం నిర్ణయించిన రుసుములు మాత్రమే వసూలు చేయాలని స్పష్టం చేశారు సేవలకు సంబంధించిన రుసుములు వివరాలు కేంద్రాలలో స్పష్టంగా ప్రదర్శించేలా ఉండాలన్నారు అధిక రసములు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు పారదర్శకత్వంతో సేవలు అందించాలని ప్రతి వినియోగదారినితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు అనంతరం శాశ్వత ఆధార్ సెంటర్లను తనిఖీ చేశారు ఆయన వెంట డిఎం సుధాకర్ మీసేవ కేంద్ర నిర్వాహకులు తదితరులు ఉన్నారు

## త్రాగునీటి బోరులకు మరమ్మత్తు



**కోడేరు, సూర్య న్యూస్:** మండల పరిధిలోని ఎర్రనబావి తండా గ్రామపంచాయతీ లోని మూల మడత తండాలో శుక్రవారం ఆ గ్రామ సర్పంచ్ కేతావత్ చంద్రకళ రాజు నాయక్ త్రాగునీటి బోరులకు మరమ్మతు నిర్వహించారు. మూలమడత తండాలో మిషన్ భగీరథ నీటి సరఫరాకు ప్రత్యామ్నాయంగా బోరు మరమ్మతులు నిర్వహించినట్లు వారు తెలిపారు. తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా త్రాగునీటి బోర్లను రిపేరు చేయించినట్లు వారు తెలిపారు. ఎవరు కూడా గ్రామంలో త్రాగునీటికి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, గ్రామస్తుల సమిష్టి కృషితో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యుడు కె. శ్రీను నాయక్ తో పాటు గ్రామస్తులు భాషా, రవీందర్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ టాపింగ్ పేరుతో కక్ష సాధింపు

### - బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు యాదగిరి



**వెల్దండ సూర్య న్యూస్.** ఫోన్ టాపింగ్ పేరుతో కక్ష సాధింపు చేస్తున్నారని బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు యాదగిరి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి ప్రతిపక్షాల మీద రాజకీయ కక్ష సాధింపు లకు పాల్పడుతూ వస్తుందని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాజకీయంగా. ఎదురుకోలేకనే ఇలాంటి బట్ట కాల్చి మీద వేసే కార్యక్రమం చేస్తున్నారని ఫోన్ టాపింగ్ సాకుతో రాజకీయ కక్ష లకు రాష్ట్ర సీఎం. రేవంత్ రెడ్డి. పాల్పడుతున్నారని ఆయన అన్నారు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కే.టీ.ఆర్‌ని స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ఫోన్ టాపింగ్ పేరుతో విచారణకు పిలవడం రాజకీయ కక్ష సాధింపులో భాగమే అని ఆయన అన్నారు. గతంలో హరీష్ రావు. పైన ఇలాంటి ఫోన్ టాపింగ్ పేరుతో విచారణ జరిగాయని ఇలాంటి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే సహించేదిలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి ప్రజలను పక్కదో పట్టించేందుకు నిత్యం ఏదో ఒక. కార్పొరేట్ కంపెనీలకు బాగు చేసేందుకే తాపత్రయపడుతున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను వెంటనే నెరవేర్చాలని అదేవిధంగా. కక్ష సాధింపు కార్యక్రమాలు మానుకోవాలని ఆయన అన్నారు ఈ సమావేశంలో మాజీ ఉపసర్పంచ్ నిరంజన్. పోలే అశోక్. గణేష్. దశరథం. అన్వర్ భాష. మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలను సందర్శించిన సర్పంచ్



**కోడేరు, సూర్య న్యూస్,** మండల పరిధిలోని బాడిగదిన్నె గ్రామానికి చెందిన సర్పంచ్ బి. వెంకటస్వామి శుక్రవారం బాడిగ దిన్నె గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఉపాధ్యాయుడు బాలస్వామితో ఆయన చర్చించారు. పాఠశాలలోని మౌలిక వసతులపై ఆరా తీశారు. అలాగే ఈ సంవత్సరం నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల గురించి మాట్లాడారు. అదేవిధంగా వచ్చే సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకుగాను చర్యలు తీసుకుంటామన్నారు. బాడీగదిన్నె గ్రామం నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు చేపట్టి అట్టి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం బోధిస్తున్నందున అట్టి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే ఇంగ్లీష్ మీడియం చదివేందుకు ప్రోత్సహిస్తామన్నారు. ఇందుకుగాను ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. అలాగే ప్రీ ప్రైమరీ టీచర్లతో మాట్లాడుతూ పిల్లలకి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆటపాటలతో విద్యనందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు బాలస్వామి, ప్రీ ప్రైమరీ టీచర్ జ్యోతి, కాశమ్మ ఉన్నారు.

# ఆలయ పవిత్రతకు భంగం.. మురుగుదొడ్లను తొలగించాలి

### - ఐజ మున్సిపల్ కమిషనర్‌కు భక్తుల వినతి




**ఐజ సూర్యన్యూస్:** ఐజ పట్టణంలోని 20వ వార్డులో గల చారిత్రాత్మక శ్రీ సంజీవరాయ స్వామిఆలయానికి ఆనుకుని ఉన్నమహిళలసామూహిక మరుగుదొడ్ల సముదాయాన్ని తక్షణమేతొలగించాలని కోరుతూ ఐజ బ్రాహ్మణ సంఘం సభ్యులు మరియు భక్తులు మున్సిపల్ కమిషనర్?కు వినతి పత్రం సమర్పించారు. భక్తులు మేడికొండ భీమ్‌సేన్‌రావు, చిన్న శంకరయ్య చారి మాట్లాడుతూ బ్రాహ్మణ వీధిలోని జి.వి.ఆర్.ఎం. స్కూల్ పక్కన ఉన్న ఈ పురాతన ఆలయం భక్తులకు ఎంతో పవిత్రమైనదని పేర్కొన్నారు. అయితే, ఆలయానికి ఆనుకుని నిర్మించిన మరుగుదొడ్ల వల్ల ప్రస్తుతం అక్కడ అత్యంత అపరిశుభ్ర వాతావరణం నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి పొంగిపొర్లుతోందని, నిర్వహణ లోపం వల్ల తీవ్రమైన దుర్వాసన వస్తూ భక్తులు ఆలయంలోకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని వారు వివరించారు. మురుగు నిల్వ ఉండ టంతో దోమలు, ఈగలు, పం దులు చేరుతూ ప్రజారోగ్యానికి ముప్పుగా పరిణమించాయని, ఆలయ పవిత్రత దెబ్బతి నడంతో పాటు ఆధ్యాత్మిక వాతావరణం కలుషితమవు తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోనే స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేసినా పట్టించుకో కుండా నిర్మించిన ఈ సముదాయం ఇప్పుడు భక్తులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని విమర్శించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి, ప్రజల ఆరోగ్య దృష్ట్యా మరియు ఆలయ గౌరవాన్ని కాపాడేందుకు ఆ మరుగుదొడ్లను అక్కడి నుండి తొలగించి వేరే ప్రాంతానికి మార్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐజ బ్రాహ్మణ సంఘం సభ్యులు మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో ఈనెల 25 నుండి జరిగే ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

### - మహిళ హక్కులకై పోరాటాలు కొనసాగిస్తాం

### - ఐద్వా జిల్లా అధ్యక్షురాలు నిర్మల



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట మండలం సింగారం గ్రామంలో శుక్రవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)ఆధ్వర్యంలో జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహిళా సంఘం ఐద్వా జిల్లా అధ్యక్షురాలు నిర్మల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ మహాసభలు ఈనెల 25వ తేదీ నుండి హైదరాబాదులో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్నారని, దేశవ్యాప్తంగా ఉన్న మహిళా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, మహిళా సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టాలని, మహిళా హక్కులను రక్షించడానికి ఐద్వా ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగుతున్నాయని, మహిళా హక్కులకై భవిష్యత్తు కర్తవ్యాలకై పోరాటాల నిర్వహించేందుకు ఈ మహాసభలో నిర్ణయాలు జరుగుతాయని, వాటిని అనుసరించి భవిష్యత్తులో మహిళా సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. సమాజంలో అన్నిఅవకాశాలలో మహిళలకు సగభాగం ఇవ్వాల్సిందేనని పాలకవర్గాలు పురుషాధిక్య సమాజాన్నిప్రోత్సహిస్తున్నారని తద్వారా మహిళలపై చిన్నచూపుతో పాటు పాటు అసమానతలను సృష్టిస్తున్నారని విమర్శించారు. ఐక్యపోరాటాల ద్వారానే మహిళా హక్కులు రక్షించబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు కొండమోని బుచ్చమ్మ, ఎ.ఈరమ్మ, నీలం కృష్ణమ్మ, దాసరి లక్ష్మమ్మ, కొండమోని అనిత, పెద్దమ్మ , కొండమోని తిరుపతమ్మ, కొండమోని పద్మమ్మ, జర్పుల లక్ష్మీబాయి, పోలుమూరి రాములమ్మ, సాటు శారద, గుడ్లనర్వ పార్వతమ్మ, పానుగంటి వెంకటమ్మ , వర్ధం లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
24 జనవరి 2026

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట పట్టణంలోని సీతరాళ్ల గుట్ట సరస్వతి దేవి ఆలయంలో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా పద్మశాలి మహిళ సంఘం అధ్యక్షురాలు దాసపత్రి శకుంతల ఆధ్వర్యంలో సరస్వతి మాతకు అభిషేకాలు పూజలు నిర్వహించారు. అమ్మవారికి 25 రకాల పిండి వంటలతో నైవేద్యం సమర్పించారు. ఆలయ అర్చకులు చిదంబర శాస్త్రి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా శకుంతల మాట్లాడుతూ మాఘమాసం శుక్ల పక్షంలో వచ్చే వసంత పంచమి రోజు అక్షరాభ్యాసం చేయించుకున్న చిన్నారుల నాలుకపై అమ్మవారు నిలిచి విద్యను త్వరగా నేర్చుకోవడానికి మనసులో నిలిచి ఉండడానికి ఆశీర్వదిస్తుందని అన్నారు. పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట కిషోర్ పూజలో పాల్గొన్న వారికి పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రం హైమావతి, గంజి నిర్మల, కోట ప్రశాంతి, ఇమ్మడి రాజేశ్వరి, దాసు జంగమ్మ, బాలకిష్టమ్మ, నారాయణమ్మ, పద్మ, శ్రీదేవి, బాలమణి, మానస, సావిత్రి, దాసు శ్రీనివాసులు, వనం వేణు, రంగ రాజు, మాకం శేఖర్ లు పాల్గొన్నారు.

## జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించిన తాసిల్దార్ బి నరేందర్



**ధరూర్ సూర్యన్యూస్:** మండలంకేంద్రంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జాతీయ ఓటర్ దినోత్సవ ప్రతిజ్ఞను చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నరేందర్ మాట్లాడుతూ.. ఓటు యొక్క విలువను ప్రతి ఒక్కరు తెలుసు కోవాలని మంచి వ్యక్తు లను ఎన్నుకొన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఓటు యొక్క విలువలను అందరూ తెలుసుకోవా లన్నారు. ఓటు హక్కును వినియోగిం చుకునేలా చేయాలని తెలిపారు. జనవరి 25 1950 న ఎన్నికల సంఘం ఏర్పాటు చేయబడిందని, అందులో భాగంగా 2011 సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం జాతీయ ఓటర్ దినోత్సవం జరుపుకుంటున్నామని దీని యొక్క ముఖ్య ఉద్దేశం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉంటారని, ఓటు వజ్రాయుధం లాంటిదని దీనిని సరియైన విధంగా వినియోగించుకున్నప్పుడు సమాజంలో మంచి మార్పులను చూడవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి



**ఉప్పునుంతల సూర్యన్యూస్:** ఉప్పునుంతల మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన తాళ్ల బాలస్వామి కూతురు సింధు అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం హాస్పిటల్?లో చికిత్స పొందింది. వైద్య ఖర్చుల సహాయం కోసం మండల బీఆర్?ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త రవీందర్ రావు ద్వారా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ కు సీఎంఆరఫ్‌కు దరఖాస్తు అందజేశారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం రూ.9,000/- ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. ఈ చెక్కును గురువారం మండల బీఆర్?ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త రవీందర్ రావు చేతుల మీదుగా సింధు తల్లి తాళ్ల జయమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్త శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పదరలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



**పదర. సూర్యన్యూస్.** పదర మండల కేంద్రంలో శుక్రవారం నాడు 16వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.. నా భారత్‌నాఓటు అనే నినాదంతో అర్హులైన వారందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఓటర్లను చైతన్య పరచడం కోసం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగిందని పదర తాసిల్దార్ సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ కె హనుమంతు నాయక్. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పూల్య నాయక్. పి ఈ టి ఆంజనేయులు. గోలి శ్రీనివాసులు. విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీ కాన్సెప్ట్‌స్కూల్‌లో ఘనంగా వసంత పంచమి దినోత్సవ వేడుకలు



**ధరూర్ సూర్య న్యూస్ :** మండలకేంద్రంలోని శ్రీ లక్ష్మీ కాన్సెప్ట్ స్కూల్ నందు శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వసంత పంచమి సందర్భంగా చిన్నారులతో కలిసి అమ్మవారికి పూలమాల వేసి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డి మొదటగా చిన్నారులకు, ఉపాధ్యాయ బృందానికి వసంత పంచమి శుభాకాంక్షలు అంటూ చిన్నారులకు ఆ అమ్మవారి దీవెనలు ఆశీర్వాదాలు ఎల్లప్పుడు చిన్నారుల మీద ఉండాలంటూ సకల విద్య స్వరూపిని పరాశక్తి జ్ఞాన ప్రధాని శ్రీ సరస్వతి దేవి అమ్మవారి కరుణ కటాక్షాలు ప్రతి ఒక్కరికి లభించాలని కోరుకున్నారు. అనంతరం అయన చిన్నారులతో వసంత పంచమి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం అనంతరం శ్రీ వసంత పంచమినాడు చిన్నారులకు అక్షరాభ్యాసం చేస్తే సకల శుభాలు కలుగుతాయని చదువు భాగా వస్తుందని అన్నారు విద్యార్థులకు మరియు పాఠశాలకు విచ్చేసిన తల్లిదండ్రులకు తీర్థ ప్రసాద అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థుల పాల్గొన్నారు.

## అయిజలోని శ్రీ తిక్కవీరేశ్వర స్వామి జాతర ఏర్పాట్ల సమీక్షా సమావేశం



**ఐజ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీశ్రీశ్రీ తిక్కవీరేశ్వర స్వామి జాతరను పురస్కరించుకొని పట్టణంలో ఘనంగా ఏర్పాట్ల కొరకు ఆలయ ప్రాంగణంలో సమీక్షా సమావేశం నిర్వహించిన ఆలయ కమిటీ, సింగిల్ విండో అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం జాతర తేదీలను పంచాంగం ప్రకారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోనే ఎంతో విశిష్టత కలిగిన తిక్కవీరేశ్వర స్వామి జాతరకు భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చే అవకాశం ఉంది, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జాతర మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ప్రతీప్ స్వామి, రాజశేఖర్, ప్రతీప్ గుప్తా, వివిధ పార్టీల నాయకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం నాయకులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గ్రామ అభివృద్ధికి మరో అడుగు - డ్రైనేజీ పనులు ప్రారంభం

- 20 లక్షల రూపాయల నిధులతో డ్రైనేజీ పనులకు భూమి పూజ
- నర్వ గ్రామ సర్పంచ్ టి హనుమంత్ రెడ్డి



**నర్వ సూర్యన్యూస్:** నర్వ మండల కేంద్రంలో 20 లక్షల రూపాయలతో ఎస్సీ సబ్ ప్లాన్ కింద డ్రైనేజీ పనులుకు పూజా చేసి గ్రామ అభివృద్ధికి మరో అడుగు వేసి ప్రారంభించడం జరిగింది. నర్వ మండలంలో ఎస్సీ కాలనీ అనేక సంవత్సరాలుగా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనుచున్న విషయాన్ని గమనించి మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి 20 లక్షల రూపాయలు ఎస్సీ సబ్ ప్లాన్ కింద డ్రైనేజీ నిర్మాణానికి ఆర్థిక అనుమతులు ఇవ్వడం జరిగింది. శుక్రవారం రోజు మంత్రి ఆదేశాలనుసారంతో నర్వ గ్రామ సర్పంచ్ టి హనుమంత్ రెడ్డి ముందుగా కంప చెట్లను తొలగించి డ్రైనేజి కి సంబంధించినటువంటి పనులు ప్రారంభించేందుకు పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. వీరితోపాటు నర్వ గ్రామ ఉప సర్పంచ్ దండు అజయ్ కుమార్,పంచాయతీ సెక్రెటరీ బుచ్చారెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ ఉపాధ్యక్షులు శరణప్ప ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డి.కృష్ణారెడ్డి, డాక్టర్ శంకర్,వార్డు మెంబర్లు ఎం కురుమూర్తి ఎం హనుమంతు మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి ఫజల్, ఎం. డి. రఫిక్ ఎం నర్సింలు వి శ్రీనివాసులు తిమ్మక్కల శ్రీనివాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వసతుల కల్పనకు సహకరిస్తాం

- ఉత్తమ ఫలితాలు రాబట్టాలి
- కోడేరు సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి
- కళాశాలలో ప్రవేశం పొందేందుకు చర్యలు తీసుకుంటాం
- మండల విద్యాధికారి భాస్కర్ శర్మ
- విద్యా బోధనలో ఆధునిక సాంకేతికత
- ప్రిన్సిపాల్ భగవేని నర్సింహులు



**కోడేరు, సూర్యన్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యా కమిషనర్ ఆదేశానుసారం శుక్రవారం మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోడేరు గ్రామ సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకాగా, గ్రామ వార్డు మెంబర్లు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కళాశాలలో మెరుగైన విద్యా బోధన జరుగుతున్నదని కళాశాల పరిసరాలు చాలా పరిశుభ్రంగా ఉన్నాయని, ఇంకా ఏమైనా వసతులు కావలసి వస్తే తమవంతుగా సహకారం అందిస్తామని కోడేరు గ్రామ సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి అన్నారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో చదివిస్తున్నారని వారి కష్టానికి తగ్గ ఫలితాలు తేవాలన్నారు. కోడేరు గ్రామంలో దాదాపు 1800 మంది విద్యార్థులు అన్ని పాఠశాలలో కళాశాలలో చదువుతున్నారని వారి వసతుల కల్పనకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కోడేరుకు బస్సు సౌకర్యముతో పాటు ఇతర రవాణా మార్గాల సౌకర్యము కొరకు నాగర్ కర్నూలు, వనపర్తి, పెద్దకొత్తపల్లి, కొల్లాపూర్ హెడ్ క్వార్టర్స్ కి రోడ్డు మరియు బస్సు సౌకర్యం కొరకై మాట్లాడి విద్యాసంస్థల వేళలకు బస్సులు నడిచే విధంగా అధికారులతో మాట్లాడుతా మన్నారు. కళాశాల ప్రిన్సిపల్ భగవేని నరసింహులు మాట్లాడుతూ కళాశాలలో తరగతి గదుల కొరత లేదని, ఆధునిక డిజిటల్స్ ప్యానెల్ ద్వారా విద్యా బోధనకు ఇంటర్ విద్యా కమిషనర్ ఏర్పాటు చేశారని తెలిపారు. శాశ్వత తాగునీటి పరిష్కారం కొరకు సర్పంచ్ కి విన్నవించారు. అదేవిధంగా మండల విద్యాధికారి భాస్కర్ శర్మ మాట్లాడుతూ మండలంలోని పలు ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను పదవ తరగతి పూర్తి కాగానే మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ప్రవేశం పొందేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు విద్యార్థులు అధ్యాపకులు విద్యార్థుల పురోగతిపై సామూహిక చర్చ జరిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాసయ్య, వార్డు మెంబర్స్, అధ్యాపకులు పద్మావతమ్మ, రమేష్, ప్రవీణ్, రవి, బొజ్జ్యా నాయక్, వెంకట్ దాస్, శ్రీధర్, రఫిక్ పాషా, నాగుల్ మీరా, వెంకన్న, రాముడు, కళాశాల జూనియర్ అసిస్టెంట్ వంశీకృష్ణ పాల్గొన్నారు.

## అంజన్నను దర్శించుకున్న సుంకిరెడ్డి



**ఊర్కొండ, సూర్యన్యూస్:** మండలంలోని పబ్బతి అంజనేయస్వామి బ్రహ్మోత్సవాలలో శుక్రవారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న సుంకిరెడ్డిని అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక హోమం, పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆంజనేయ స్వామి కృపతో ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. ప్రజలం దరిపై స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, అదేవిధంగా ఇక్కడికి వచ్చే భక్తుల త్రాగు నీటి సౌకర్యం కోసం నీటి శుద్ధి వాటర్ ప్లాంట్‌ను త్వరలోనే ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, రాంనుంతల మాజీ సర్పంచ్ రాములు, దత్తాత్రేయ శర్మ, ప్రవీణ్ శర్మ, ఆలయ అధికారులు,ఆలయ కమిటీ మాజీ సభ్యులు వెంకటమ్మ, మల్లేష్, దారా బంగారయ్యా, ఆంజనేయులు, చంద్రశేఖర్, శ్రీశైలం ఉన్నారు


## డివైన్ గ్రేస్ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**పాలమూరు సూర్య న్యూస్:** జిల్లాకేంద్రం లోని డివైన్గ్రేస్ పాఠశా లలో వసంతపంచమి సందర్భంగా విద్యార్థు లకు అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.డివైన్ గ్రేస్ పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్ ప్రిన్సిపల్ నిషా సభాస్టిన్ ఆధ్వర్యంలో ముందుగా పూజా కార్యక్రమం చేపట్టారు. క్రీడల ప్రారంభ సూచకంగా విద్యార్థుల చేత ప్రదర్శించిన మార్చ్ ఫాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం విద్యార్థులకు కబడ్డీ, పరుగు పందెం, కుర్చీలాట, ఖో ఖో,లెమన్ అండ్ స్పూన్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లోనూ రాణించాల్సిన అవసరం ఉందని, శ్రద్ధగా చదువుకొని మంచి ప్రయోజకులుగా ఎదగాలని సూచించారు. క్రీడల్లో గెలుపొందిన వారికి గణతంత్ర దినోత్సవం రోజు బహుమతులు అందజేయనున్నామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అక్షర ఉన్నత పాఠశాలలో అక్షరాభ్యాసం





**పాలమూరు సూర్య న్యూస్:** నగరంలోని కురుహినిశెట్టి కాలనీ అక్షర ఉన్నత పాఠశా లలో శుక్రవారం శ్రీ పంచమి సందర్భంగా (అక్షరా భ్యాసం) ఘనంగా నిర్వహించా రు. కార్యక్ర మములో చిన్నారి బాలబాలికలు వారి తల్లిదండ్రులతో కలిసి అక్షరాభ్యాసం చేసారు. స్కూల్ కరస్పాండెంట్ రమ మొగులప్ప, స్కూల్ ప్రిన్సిపాల్ రామకృష్ణ పాల్గొని అక్షరాభ్యాసం చేయించారు. వారు మాట్లాడుతూ చిన్నారి బాలబాలికలను మంచి విద్యను అభ్యసించి ఎన్నో విజయాలు సాధించాలని దీవించారు. తలిదండ్రులకు శుభకాంక్షలు తెలియజేసారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**జయశ్రీ పాఠశాలలో...** రామయ్యబౌలి జయశ్రీపాఠశాలలోవసంతం పంచమి వేడుకలు నిర్వహించారు. చిన్నారుల చేత అక్షరాభ్యాసం చే యించారు. పాఠ శాల కరస్పాండెంట్వేణుగోపాల్,ప్రిన్సిపల్శ్రీలక్ష్మిమాట్లాడు తూవిద్యార్థులు చక్కగాచదువుకోవాలని,ప్రయోజకులుగాఎదగాలని ఆకాంక్షించారు.

## విద్యార్థులచే ప్రతిజ్ఞ



**గోపాలపేట మేజర్‌న్యూస్:** జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ నిర్భయంగా ఓటు వేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో హెచ్ఎంటీ విజయ ఉపాధ్యాయురాలు చెన్న పద్మ వీరమణి ప్రవీణ సునీత అంగన్వాడి టీచర్లు విజయ మహేష్ బాలరాజు తదితరులున్నారు

# ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి సూర్య

### - పెద్దదగడ గ్రామ సర్పంచ్ ఉడతల భాస్కర్ యాదవ్



**చిన్నంబావి /సూర్య మేజర్ న్యూస్ :** చిన్నంబావి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి సూర్య దీనపత్రిక అని పెద్ద దగడ గ్రామ సర్పంచ్ ఉడతల భాస్కర్ యాదవ్, వార్డ్ మెంబర్ వేముల మధు గౌడ్, బాలకృష్ణ బి అన్నారు. మండలంలోని పెద్దదగడ గ్రామపంచాయతీ కార్యాలయంలో సూర్య తెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా పెద్ద దగడ గ్రామ సర్పంచ్ ఉడతల భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలని, ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయడంలో పత్రికల పాత్ర కీలకమని అన్నారు. నేటి సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని, వీటికి స్వేచ్ఛ ముఖ్యమన్నారు.ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్సంకో చంగా వార్తలు రాసి నిజ నిజాలను నిగ్గు తీర్చాల్సిన అవసరం పాత్రికలపై ఉందన్నారు.వార్తల సేకరణలో ముందుంటూ నిత్యం ప్రజలకు అన్ని విషయాలను వేగంగా చేరవేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ సమాజ శ్రేయస్సు కోరి వివిధ విభిన్న కథనాలను ప్రచురిస్తూ ప్రతి ఒక్కరిలో సామాజిక స్పృహను కలిగించేలా కృషి చేస్తూ సమ సమాజ నిర్మాణానికి పాటుపడుతున్న సూర్య తెలుగు దినపత్రికు ప్రతి సంవత్సరం ప్రజల ఆదరణను పెంపొందించుకుంటూ పోతున్న మాదిరిగానే ఈ ఏడాది కూడా పత్రిక రంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకునేలా ప్రజా ఆదరణతో ముందుకు సాగాలని కోరారు. ఉపసర్పంచ్ రమేష్ పంచాయతీ కార్యదర్శి వార్డు మెంబర్లు వేముల మధు గౌడ్, బాలకృష్ణ, శ్రీకాంత్, కురుమయ్య, కంచి విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేష్ కుమార్ పలువురు పాల్గొన్నారు.

## కొత్తకోటలో ఆల వెంకటేశ్వర్ రెడ్డి బైక్ ర్యాలీ



**కొత్తకోట సూర్య న్యూస్ :** వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక అంబ భవాని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలతో ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఏటీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ, రానున్న మున్సిపల్ ఎన్నికలకు కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. పాలనలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓటుతో గద్దెదించాల్సిన అవసరం ఉందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. గత రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ పాలనలో చోటుచేసుకున్న అక్రమాలు, అవినీతి అంశాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి 15 వార్డుల్లో అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ జెడ్పిటిసి వైస్ చైర్మన్ సభ్యులు వామన్ గౌడ్, మాజీ ఎంపీపీ గుంత మౌనిక, మాజీ సి డి సి చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు పొగాకు విశ్వేశ్వర్ స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## "ఫ్రైడే -డ్రైడే "సందర్భంగా నిర్వహించిన అదనపు కార్యక్రమాల



**చిన్నంబావి /సూర్య మేజర్‌న్యూస్:** చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో శుక్రవారం ఉదయం వర్కర్స్ హాస్టల్,దాని పరిసరాలు శుభ్రం చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు కేవలం ఫ్రైడే -డ్రైడే కార్యక్రమం నిర్వహించడంతో పాటు రాబోయే రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు రిపబ్లిక్ దినోత్సవం ప్రాముఖ్యత గురించి వ్యాస రచన,ఉపన్యాస పోటీలు, వారికి ఇష్టమైన కబడ్డీ,ఖోఖో,పాటల పోటీలు నిర్వహించారు. విజేతలకు రిపబ్లిక్ దినోత్సవం రోజు బహుమతులు అందజేయడం జరుగు తుందని చెప్పారు.అదే విధంగా ఈరోజు నిజమైన స్వాతంత్రశ్రీ రావడానికి ముఖ్య కారకుడైన సుభాష్ చంద్రబోస్ జన్మదినం సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈరోజు ఓటర్స్ దినోత్సవం సందర్భంగా ప్రతి విద్యార్థి పదవరగతి పూర్తి అయ్యి, 18 సంవత్సరాలు నిండగానే ఓటర్ లిస్టులో తమపేరు నమోదు చేసుకొని, తమ అమూల్యమైన ఓటును డబ్బులకు అమ్ముకోకుండ, ఊరుని బాగు చేసుకునే వారిని ఎన్నుకోవాలని చెప్పారు.ఈరోజు వసంత పంచమి. ఆ సరస్వతి దేవి ఆశీస్సులు మీ అందరి మీద ఉండి,భవిష్యత్తులో పెద్ద,పెద్ద చదువులు చదివి, అందరికి ఉపయోగపడే పదవులో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తో పాటు విద్యార్థులు,వర్కర్స్. నరేష్,గోవిందు పాల్గొన్నారు.

## నేడు ఎంవీఎస్‌లో జాతీయ సెమినార్ : ప్రత్యేక అతిథిగా ప్రో బాలకిష్టా రెడ్డి

**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్ :** జాతీయ స్థాయి బహుళశాఖ సెమినార్ మహబూబ్?నగర్?లోని ఎం.వి.ఎస్. ప్రభుత్వ ఆర్ట్స్ ,సైన్స్ కళాశాల స్వయంప్రతిపత్తిఆధ్వర్యంలో ఈ ఒక రోజు జాతీయ స్థాయి బహుళశాఖ సెమినార్ ఈ రోజు నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డా కే పద్మావతి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్య, పరిశోధన, వైద్యశాస్త్రం, బయోటెక్నాలజీ మరియు ఔషధ రసాయన శాస్త్ర రంగాలలో తాజా ఆవిష్కరణలపై అవగాహన పెంపొందించడం పై సెమినార్ ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ముఖ్య అతిథి గా ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి చైర్మన్, టీ జి సీఎచ్ ఇ , అతిథులుగా ప్రొఫెసర్ జి. ఎన్. శ్రీనివాస్ (వైస్ ఛాన్సలర్, పాలమూరు విశ్వవిద్యాలయం,ప్రొఫెసర్ డి.ఎస్.ఆర్. రాజేందర్‌సింగ్. ప్రొఫెసర్ జి. భాగ్యనారాయణ మాజీ వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ బి. భద్రయ్య మాజీ రిజిస్ట్రార్, ప్రసంగించబోయే అంశాలు: ప్రొబయోటిక్స్ మెకానిజం ఆఫ్ యాక్షన్ హెల్త్ బెనిఫిట్స్ అండ్ అప్లికేషన్స్ ఇన్ఫోసిస్ ఇండస్ట్రీ డా. జి. మధుసూదన్ రెడ్డి ఉపన్యసిస్తారు. సాంకేతిక సమావేశం –క్రోనిక్ కిడ్నీ డిసీజ్ ఛాలెంజ్ ఇన్నోవేషన్ అండ్ థియోడ్ ఎహెడ్ -- డా. వినోద్ కుమార్ సింగపూర్ ఉపన్యసిస్తారు. "ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ ఎండ్ డ్రగ్ డిస్కవరీ ఆఫ్ క్యాన్సర్ " -- డా. రాజచంద్ర శేఖర్ జాల్యన్ అమెరికా ఉపన్యసిస్తారు. ఈ సెమినార్?లో ఆఫ్?లైన్ మరియు ఆన్?లైన్ మౌఖిక ప్రదర్శనలు, పోస్టర్ ప్రదర్శనలు కూడా ఉంటాయి. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఎస్. కె. మహమ్మద్ వైస్ చైర్మన్, మరియు అతిథిగా ప్రొఫెసర్ పి. రమేష్ బాబు రిజిస్ట్రార్, పాలమూరు విశ్వవిద్యాలయం హాజరవుతారు. ఈ కార్యక్రమం విద్యార్థులు, పరిశోధకులు మరియు అధ్యాపకులకు విజ్ఞాన వినిమయానికి మంచి వేదికగా నిలుస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## ప్రజలకు పొదుపుతోనే ఆర్థిక భరోసా



**రేవల్లి సూర్య న్యూస్:** ప్రజల్లో పొదుపు అలవాట్లు, బ్యాంకింగ్ సేవలపై అవగాహన కొరకు శుక్రవారం మండలంలోని తల్పునూర్ గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నాగర్?కర్నూల్ రీజినల్ పరిధిలోని పెద్దమందడి శాఖ ఆధ్వర్యంలో, నాబార్డు సౌజన్యంతో గ్రామస్తులకు ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యత సదస్సు నిర్వహించారు. ?ప్రజలకు పొదుపుతోనే ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా రూరల్ ఈవెంట్ కళాజాత బృందం ప్రదర్శించిన ఆటపాటతో మ్యాజిక్ షోలు గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వ్యవసాయ రుణాల లభ్యత, చెల్లింపుల వల్ల కలిగే ప్రయోజనాలు, స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇచ్చే రుణాలు. వ్యక్తిగత రుణాలు, తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై రుణాల గురించి అవగాహన కల్పించారు. మొబైల్ బ్యాంకింగ్, రూపేకార్డుల వినియోగంతో, సైబర్ మోసాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను మ్యాజిక్ షో ద్వారా వివరించారు. ప్రతి ఒక్కరూ సామాజిక భద్రతను కలిగి ఉండాలని బ్యాంక్ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి బ్రాంచ్ మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్, బ్యాంక్ సిబ్బంది, డ్వాక్రా ఏపీవో, స్వయం సహాయక సంఘాల మహిళలు, తలుపునూరు గ్రామస్తులున్నారు.

# కొత్తరాజోలిలో ప్రభుత్వ కార్యాలయాలు నడిపించండి

## - కొత్తరాజోలి అఖిలపక్ష కమిటీ గ్రూప్ సభ్యులు



**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రంలో కొత్త రాజోలి గ్రామంలో సుమారు 9000 పైగా జనాభా నివసిస్తున్నా కానీ 2009 నుండి 2026 గడిచిన 16 సంవత్సరాల నుండి ఏ చిన్న ప్రభుత్వానికి సంబంధించిన కార్యాలయలకు వెళ్లాలంటే సుమారు మూడు కిలోమీటర్లు కాలినడకన రావాల్సి వస్తుంది. అదేవిధంగా మహిళలు వృద్ధులు మరియు పాఠశాల విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున తమరు మా మీద దయవుంచి ప్రస్తుతం తాత్కాలిక ప్రభుత్వ భవనాలు కొత్త రాజోలి గ్రామంలో మెయిన్ రోడ్ లో ఉండే పాత తుమ్మలపల్లె స్టేజి పాఠశాల మరియు కొత్త ఉర్దూ పాఠశాలలో అదనపు గదులు చాలా ఉన్నాయని విషయం తెలుసుకోవడం జరిగింది. తమరి యొక్క సహాయ సహకారంతో కొత్త రాజోలి గ్రామంలోనే అట్టిపాఠశాల భవనాలు మండల ఆఫీసుల కొరకు తాత్కాలికంగా ఉపయోగించుకోవడానికి తమరి పైన ఉండే జిల్లా అధికారులతో చర్చించి కొత్త రాజోలి మండల గ్రామమైన ప్రజల సమస్య తీర్చగలరని కొత్త రాజోలి అఖిలపక్ష కమిటీ సభ్యులు మండల విద్యా అధికారి కి వినతి పత్రం అందజేశారు

# విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి

## - జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామ్ రెడ్డి



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామ్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాంరెడ్డి ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామిరెడ్డి మాట్లాడుతూ పిల్లలకు క్రమశిక్షణతో కూడిన చదువు అలవాటు చేస్తేనే వారు విజయాన్ని సాధిస్తారని విద్యార్థులలోపలి ప్రతిభనువెలికితీయడంలో తల్లిదండ్రుల పర్యవేక్షణ చాలా అవసరం అవసరమన్నారు, విద్యార్థుల చదువు లోని ప్రగతి, ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్తు, అవకాశాలపై తల్లిదండ్రులకు అవగా హన కల్పించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు సుగుణమ్మ, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, తదితరులు ఉన్నారు.

# శ్రీ సరస్వతీ మాత విగ్రహ ప్రతిష్టాపన



**అడ్డాకుల, సూర్యన్యూస్:** వసంత పంచమి సందర్భంగా పీఎంశ్రీ ఉన్నత పాఠశాల అడ్డాకలలో శుక్రవారం శ్రీ సరస్వతి మాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠపాన కార్యక్రమాన్ని పంచామృతాభిషేకం, వేదమంత్రాలతో అభిషేకం నిర్వహించారు. అమ్మవారిని వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, షోడశోపచార పూజ, నైవేద్యం సమర్పణ నిర్వహించి మంగళహారతి, మంత్ర పుష్పం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. విద్యార్థుల చేత పుస్తక పూజ చేసి, ప్రీ ప్రైమరీ నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులకు ఎంఈఓ ప్రకాష్, హెచ్ ఎం జ్యోతి, ఎంపీడీవో సద్గుణ అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శేఖర్, అమ్మ ఆదర్శ అధ్యక్షురాలు నారాయణమ్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**నవాబుపేట్ సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో తహసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన అన్నారు. అనంతరం అందరూ మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్, ఎస్సై విక్రమ్, ఎంపీఓ భద్రూ నాయక్, ఎంఈఓ నాగ్యా నాయక్, ఆర రామాంజనేయులు, కళాశాల, వివిధ పాఠశాలల విద్యార్థులు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అల్లంపూర్ చౌరస్తాలో ప్రభుత్వ భూమి కబ్జా





**సూర్య ఉండవెల్లిన్యూస్:** అల్లంపూర్చౌరస్తాల్లోను అసైన్మెంట్. భూదాన ఆర్డీఎస్ స్థలభూములు. వందల ఎకరాల్లో ఉన్నాయి. అట్టి భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. పేదలకు రూల్స్ ఉంటాయి పెద్దలకు మరొక రూల్స్ అనే రీతిలో భూకబ్జాలు నడుస్తున్నాయి. గతంలో 2001 సంవత్సరంలో పేదలు అలంపు రోడ్డు వైపు ఇండ్ల స్థలాల కోసం నివాసాలు ఏర్పాటు కోసం స్వాధీనం చేసుకున్నారు. అప్పుడు అధికారులు. అట్టి వాటిని జెసిబి సహాయంతో పడగొట్టారు. అప్పటినుంచి ఇప్పటివరకు అవి అలాగనే దర్శనమిస్తున్నాయి. ఆర్డీఎస్ భూదాన భూములు అక్రమనకు గురవి రోజురోజుకు భూములు తరిగిపోతున్నాయి. అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. చౌరస్తాలో గుట్టు చప్పుడు కాకుండా భూకబ్జాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఆర్డీఎస్ మెయిన్ కాలువ పూర్చి సదును చేశారా అధికారులు. ఆర్డీఎస్ అధికారుల నివాసాల కోసం అటు స్థలం అవసరమని అప్పటి అధికారులు గుర్తించారు. చౌరస్తా 44వ జాతీయ రహదారి మీద ఉండడంతో అభివృద్ధికి అవకాశానికి అండగా ఉంది. సమీపంలో రియల్ ఎస్టేట్ విస్తరించి సుమారు ఐదు కిలోమీటర్ల పరిధిలో హోటల్లో రియల్ ఎస్టేట్లో డాబాలు వ్యాపార రంగానికి అనువుగా ఏర్పడింది. సెంటు స్థలము 5 లక్షల పైగా డిమాండు ఏర్పడింది. మిషన్ భగీరథ నీళ్లు రావడంతో. ప్రజలకు నివాసాలకు అనువుగా అభివృద్ధికి దోహదం పడింది. ఆర్డీఎస్ భూమి కొంత సబ్స్టేషన్ ప్రైవేటు స్కూలు యజమాన్యం అక్రమణ గురైనట్లు. తెలుస్తుంది. ఆర్డీఎస్ మెయిన్ కాలువ భూమి సుమారు 30 ఎకరాల వరకు ఉన్నట్లు అధికారుల ద్వారా వెల్లడైంది. ప్రభుత్వ భూమిని నియంత్రిస్తే అన్ని కార్యాలయాలకు స్థలం సమస్య ఉండదు. ఉండవల్లి కొత్త మండలం ఏర్పాటుతో. అన్ని అధికారుల కార్యాలయాన్ని అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. దీంతో ప్రభుత్వానికి లక్షల్లో అద్దె చెల్లించే దుస్థితి ఏర్పడింది. అల్లంపూర్ చౌరస్తా పుల్లూరు గ్రామపంచాయతీ సంబంధించినది. ఇక్కడ పరిశుభ్రత డ్రైనేజీలు తదితర వంటివి పంచాయతీ సంబంధించిన విషయం. అన్ని రంగాల్లోనూ అణువుగా ఉండే స్థలం. నేడు అన్ని రంగాల్లోనూ అభివృద్ధికి ముందంజలో ఉంది. ప్రభుత్వం ఉన్నతాధికారుల స్పందించి. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నది.

# హైదరాబాదులో ఈనెల 25 నుండి జరిగే ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

## - మహిళ హక్కులకై పోరాటాలు కొనసాగిస్తాం - ఐద్వా జిల్లా అధ్యక్షురాలు నిర్మల

**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట మండలం సింగారం గ్రామంలో శుక్రవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)ఆధ్వర్యంలో జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహిళా సంఘం ఐద్వా జిల్లా అధ్యక్షురాలు నిర్మల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ మహాసభలు ఈనెల 25వ తేదీ నుండి హైదరాబాదులో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్నారని, దేశవ్యాప్తంగా ఉన్న మహిళాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, మహిళా సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టాలని, మహిళా హక్కులను రక్షించడానికి ఐద్వా ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగుతున్నాయని, మహిళా హక్కులకై భవిష్యత్తు కర్తవ్యాలకై పోరాటాల నిర్వహించేందుకు ఈ మహాసభలో నిర్ణయాలు జరుగుతాయని, వాటిని అనుసరించి భవిష్యత్తులో మహిళా సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. సమాజంలో అన్ని అవకాశాల లో మహిళలకు సగభాగం ఇవ్వాల్సిందేనని పాలకవర్గాలు పురుషాధిక్య సమాజాన్నిప్రోత్సహిస్తున్నారని తద్వారా మహిళలపై చిన్న చూపుతో పాటు పాటు అసమానతలను సృష్టిస్తున్నారని విమర్శించారు. ఐక్య పోరాటాల ద్వారానే మహిళా హక్కులు రక్షించబడతాయని పేర్కొన్నారు. మహిళా సంఘం నాయకురాలు కొండమోని బుచ్చమ్మ, ఎ. ఈరమ్మ, నీలం కృష్ణమ్మ, దాసరి లక్ష్మమ్మ, కొండమోని అనిత, పెద్దమ్మ , కొండమోని తిరుపతమ్మ, కొండమోని పద్మమ్మ, జర్పుల లక్ష్మీబాయి, పొలుమూరి రాములమ్మ, సాటు శారద, గుడ్లనర్వ పార్వతమ్మ , పానుగంటి వెంకటమ్మ , వర్థం లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నాగర్కర్నూల్ వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక ప్రమాణస్వీకారం



**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** నాగర్ కర్నూల్ పట్టణ వాసవిక్లబ్. 2026 సంవత్సర నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం గురువారం రాత్రిస్దానిక సాయి గార్డెన్లో నిర్వహించారు అధ్యక్షుడుగా సంబు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి గా సంబు పాండు కోశాధికారి గా ఆకుతోట నాగరాజు ప్రమాణస్వీకారం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్దానిక ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, వాసవి క్లబ్ గవర్నర్ కలిమిచర్ల రమేష్, విశ్వనాథం నగేష్ లు పాల్గొన్నారు మహిళా క్లబ్ అధ్యక్షురాలిగా సంబు అపర్ణ, ప్రధాన కార్యదర్శిగా సంబు అనీల్, కోశాధికారిగా ఆకుతోట స్వాతి లను క్లబ్ గవర్నర్ కలిమిచర్ల రమేష్ ప్రమాణస్వీకారం చేయించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవలు మరువలేనివి అని ఆర్యవైశ్యులు సేవేపరమార్థంగా సేవచేసేందుకు ఆర్యవైశ్యులు ముందుటారన్నారు కులమతాలకు అతీతంగా సేవలందిస్తున్నారు ఆర్యవైశ్యులకు వాసవి కన్యకా పరమేశ్వరీ దేవి ఆసీస్సులు ఎల్లవేళలా వుండాలని కోరుకుంటున్నాను అని అన్నారు ఈకార్యక్రమంలో ఇంటర్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ హకీం రాజేష్, తాజా మాజీ గవర్నర్ మిడిదిడ్డి రాధాకృష్ణ, చార్టర్ ప్రెసిడెంట్ వాస రమేష్ బాబు, మిడిదిడ్డి చంద్రశేఖర్, బొడ్డు వెంకటరమణ, ఇనస్టాలేషన్ చైర్మన్ మాచిపెద్ది శివకుమార్, కోచేర్మన్ దర్శి రాజయ్య, బాదం రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ విద్యార్థుల మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సక్సెస్. ప్రిన్సిపాల్ బాగా వేణి నరసింహులు

## - ఇంటర్ విద్య విద్యార్థికి అత్యంత కీలకం. సర్పంచ్ బెట్టరి రేణుక



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గౌరవ ఇంటర్ విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్?ను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దకొత్తపల్లి గ్రామ సర్పంచ్ బెట్టరి రేణుక ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు, తల్లిదండ్రులకు విలువైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బెట్టరి రేణుక మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో ఇంటర్ విద్య అత్యంత కీలక దశ అని పేర్కొన్నారు. ఈ దశలో ఎంచుకునే సబ్జెక్టులే భవిష్యత్ జీవితాన్ని నిర్ధారిస్తాయని, కష్టమైనా సరే ఇష్టంగా చదివి లక్ష్యాలను సాధించాలని విద్యార్థులను ఉద్దేశించి హితవు పలికారు. తల్లిదండ్రులు పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ భగవేని నరసింహులు మాట్లాడుతూ, ఒకే విద్యా సంవత్సరంలో కళాశాలలో గణనీయంగా విద్యార్థుల ప్రవేశాలు పెరిగినట్లు తెలిపారు. ఈ సంవత్సరానికి పరీక్షా కేంద్రం కూడా మంజూరు కావడం కళాశాల పురోగతికి నిదర్శనమన్నారు. విద్యా బోధన, క్రమశిక్షణ విషయంలో ఎలాంటి రాజీ లేదని స్పష్టం చేస్తూ, 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు అధ్యాపక బృందం అంకితభావంతో కృషి చేస్తోందని వెల్లడించారు. గౌరవ ఇంటర్ విద్యా కమిషనర్ ద్వారా కళాశాలలో ఆధునిక డిజిటల్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి సాంకేతికత ఆధారిత బోధన కొనసాగుతున్నదని వివరించారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు, విద్యార్థులు, అధ్యాపకులు కలిసి విద్యార్థుల విద్యా ప్రగతి, క్రమశిక్షణ, భవిష్యత్ లక్ష్యాలపై సామూహిక చర్చ జరిపారు. కార్యక్రమంలో కళాశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బాలమ్మ, గ్రామ ప్రముఖులు నాగరాజు, అధ్యాపకులు నవీన్, విజయ్?కుమార్, శివశంకర్, కుర్మయ్య, అల్తాఫ్, యాదయ్య, రవీందర్?రెడ్డి, సౌజన్య, శివలీల, పురుషోత్తం తదితరులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు. ఈ మెగా మీటింగ్ విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకుల మధ్య అనుసంధానాన్ని మరింత బలపరుస్తూ, ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి దోహదపడిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## అచ్చంపేట వ్యవసాయ మార్కెట్లో పల్లికి అత్యధికంగా 10,117 రూపాయల ధర



**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ లో శుక్రవారం వేరుశనగ ధర అత్యధికంగా 10,117 రూపాయల ధర పలికిందని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతు మార్కెట్ కు తెచ్చిన వేరుశనగకు నాణ్యతను బట్టి పల్లికి ఇంత ధర రావడం మొదటిసారి అని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ అన్నారు.

## వేరుశనగ గరిష్ట ధర 10200

**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం వేరుశనగ గరిష్ట ధర 10200, కనిష్ట ధర 9369, కందులు గరిష్ట, కనిష్ట ధర 7009 ధర పలికింది. 37 మంది రైతులు 321 క్వింటాల వేరుశనగ, కందులను మార్కెట్ యార్డ్ కు తీసుకురావడం జరిగింది, మార్కెట్ యార్డు ఆధ్వర్యంలో త్రాగునీరు, మధ్యాహ్న భోజనాన్ని రైతులకు సమకూర్చారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి



**తెలకపల్లి సూర్యన్యూస్:** తెలకపల్లిమండల కేంద్రం లోని సిద్ధార్థ మోడల్ స్కూల్ లో స్వాతంత్ర సమరయోధులు సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ శివప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో ముందుండి యువతకు పూర్తిగా ఇచ్చిన మహా నాయకుడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సువర్ణ, పాఠశాల ఉపాధ్యాయులు గోరటి భాస్కర్ ,రామకృష్ణ ,అనూష ,సబిత ,రేణుక ,సునీత తో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతి శిశు మందిర్‌లో అక్షరాభ్యాసం



**కల్వకుర్తి సూర్యన్యూస్:** కల్వకుర్తి పట్టణం సుభాష్‌నగర్ కాలనీలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 77 మంది చిన్నారులను అక్షరాభ్యాసం చేయించారు. దాదాపు 250 మంది చిన్నారుల తల్లిదండ్రులు, పోషకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రబంధకారిణి సభ్యురాలు నిర్మల అక్షరాభ్యాసం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు సేవకుల రాజు, విద్వత్ సమితి సభ్యులు సూరం తిరుపతి రెడ్డి, దామోదర్ రెడ్డి,ప్రబంధ కారిణి సభ్యులు కూన కిశోర్, ఆచార్యులు, మాతాజీలు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## శ్రీ సాయిస్కూల్‌లో సరస్వతి దేవి పూజ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ లో వసంత పంచమి సందర్భంగా శ్రీ సాయి స్కూల్ లో సరస్వతి దేవి చిత్ర పటానికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు సరస్వతి ప్రార్థన చేసి అమ్మ వారి చిత్రపటానికి నమస్కారాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు శేషమ్మ,సాయిలీల మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు మంచిగా చదువుకోవాలని తెలిపారు.చదువుల తల్లి మహా సరస్వతి ఆశీర్వాదంతో పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి ఉన్నతమైన స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలప్ప, అమీనా హెచ్.నర్సింహా,సురేందర్ గౌడ్,రాధాకృష్ణ,నరేష్,రాహుల్, రోహన్, శ్రీ కుమారి, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ మహానేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ : జిల్లా ఎస్పీ వినీత్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్డులో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద నిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకల్లో జిల్లా ఎస్పీ వినీత్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వినీత్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక భూమిక పోషించిన మహానేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారతీయులందరికీ ఆదర్శప్రాయుడని అన్నారు. దేశం గర్వించదగ్గ వ్యక్తి నేతాజీ అని పేర్కొంటూ, ఆయన చూపిన మార్గంలో ప్రజలు నడవాలని, ఆయన ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీఐ శివశంకర్, పట్టణ ఎస్సై వెంకటేశ్వర్లు, సుభాష్ రోడ్డుకు చెందిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోనంగేరి హన్మంతు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ నాగరాజు, శ్యాంసుందర్ గౌడ్, బండి శివరాంరెడ్డి, సిద్ధి వెంకట రాములు, లక్ష్మీకాంత్, మోహన్, ప్రశాంత్ కుమార్, అనుపూర్ సునీల్ కుమార్, మన్నె జయప్రకాష్, బండి రాజు, హన్మంతు, గజ్జలి గిరన్న, సుభాష్ రోడ్డు యువకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ



**కృష్ణ సూర్యన్యూస్:** రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని ముడుమాల్ లో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అర్హులైన 6 మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తమ్మప్ప మాట్లాడుతూ పేదలకు సొంతింటి కలను నేరవేర్చిన ఘనత రేవంత్ రెడ్డి దన్నారు. గ్రామాల అభివృద్ధే కేవలం కాంగ్రెస్ సర్కార్ తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గడుగు వేంకటేష్, భీమశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వసంత పంచమి రోజున అక్షరాభ్యాసం చేయించిన ఉపాధ్యాయులు



**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రంలో శ్రీ సుమేదా కాన్సెప్ట్ స్కూల్ లో చిన్నారులతో ఉపాధ్యాయులు అక్షరాభ్యాసం చేయించారు ప్రధానోపాధ్యాయుడు శంకర్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ పంచమి నాడు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తే సకల శుభాలు కలుగుతాయని చదువు బాగా వస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## నాలుగు లక్షల ఎలసి చెక్కు అందజేత



**నర్వ సూర్య న్యూస్:** లంకాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాలతో లంకాల గ్రామ నివాసి అయినా సుశీల భర్త (జకరయ్య) కురుమయ్య కి 4,00,000 రూపాయల, ఎల్ఓసి చెక్కును, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు లంకాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది

## మాగనూర్‌లో జాతీయ ఓటరు దినోత్సవం



**మాగనూర్ సూర్య న్యూస్:** జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యాలయం సిబ్బందితో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమన్నారు. స్వేచ్ఛాయిత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడుతూ మతం, జాతి, కులంర వర్గం, భాష ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా నిర్భయంగా దేశ పౌరులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమఓటు హక్కును వినియోగించుకోవాలని తహశీల్దార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీశైలం, బాల్ రాజ్, ఆయా గ్రామాల గ్రామ పాలనాధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**పాలమూరు సూర్య న్యూస్:** నందమూరి తారక రామారావు మనుమడు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుమారుడు నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు శుక్రవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. నగరంలోని గడియారం చౌరస్తాలో తెలుగుదేశం పార్టీ మహబూబ్నగర్ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి బాలప్ప ఆధ్వర్యంలో కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి బాలకృష్ణ ముద్దుల మేనల్లుడుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమన్వయకర్తగా ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని, కేజీ నుంచి పీజీ వరకు కొనసాగుతున్న ఎన్టీఆర్ స్కూల్ పర్యవేక్షకునిగా కొనసాగుతూ యువ నాయకుడిగా నారా లోకేష్ అందిస్తున్న సేవలను గుర్తు చేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకోవడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఖాసిం, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, బాలకృష్ణ అభిమానులు అంజన్ కుమార్,వెంకటేష్, కృష్ణ పాల్గొన్నారు.

## అంగన్వాడి ఆయాలకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరుతూ ఐసిడిఎస్ డైరెక్టర్‌కు విజ్ఞప్తి




**కొత్తకోట సూర్యన్యూస్:** కొత్తకోట, ఆత్మకూరు ప్రాజెక్టులో పనిచేస్తున్న అంగన్వాడి ఆయా లకు 2021 - 22 సంవత్సరాల పెండింగ్ లో ఉన్న పది నెలల వేతనాలు విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం నాడు హైదరాబాదులోని ఐసిడిఎస్ డైరెక్టర్ శృతి ఓజాకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపిజయలక్ష్మి మాట్లాడుతూ ఆయాలకు సంబంధించిన పెండింగ్లో ఉన్న పది నెలల వేతనాలు పదిమంది ఆయాల కు నేటికీ ఇవ్వకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని వారు చెప్పారు. వేతనాల కోసం ఆఫీసుల చుట్టూ తిరగడం తప్ప ప్రయోజనం లేకుండా పోతుందని ఆమె విమర్శించారు. వెంటనే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కు కోరడం జరిగిందని వారం 15 రోజుల్లో విడుదల చేస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. గత సంవత్సరము రిటైర్డ్ అయిన అంగన్వాడి ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వలేదని వెంటనే అట్టి డబ్బులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి బొబ్బిలి నిక్సన్, రాజేశ్వరి, గాయత్రి, మహేశ్వరి, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, సూర్య న్యూస్:** జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా అధికారులు కలెక్టరేట్ అన్ని విభాగాల ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ. 16వ జాతీయ ఓటరు దినోత్సవంలో "నా భారత్ - నా ఓటు" అనే నినాదంతో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగిందన్నారు.నూతనంగా నమోదు కాబడిన ఓటర్లను గుర్తించి వారికి ఓటరు గుర్తింపు కార్డులను అందించడం జరుగుతుందని, ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటరు దినోత్సవ నినాదాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఓటరు నమోదు ప్రతిజ్ఞ చేశారు. డిఎంహెచ రవి నాయక్, డిఇఓ రమేష్ కుమార్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది, సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాల పట్ల అందరు అవగాహన పెంచుకోవాలి : అడ్డాకుల ఎస్సై శ్రీనివాస్



**అడ్డాకుల, సూర్య న్యూస్:** రోడ్డు భద్రత నియమాలపట్ల వాహన దారులు, ప్రజలు అవగాహన పెంచుకోవాలని అడ్డాకుల ఎస్సై శ్రీనివాస్ కోరారు. శుక్రవారం అడ్డాకుల మండల పరిధిలోని శాఖాపూర్ టోల్ ప్లాజా దగ్గర 37వ జాతీయ రోడ్డు భద్రత మాసంలో భాగంగా 23వ రోజు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జాతీయ రహదారి భద్రతా నియమ నిబంధన పాటించాలని, హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మొబైల్ ఫోన్ ఉపయోగించి వాహనాలు నడపరాదని, అతివేగతో ప్రయాణం చేయకూడదని, అధిక లోడు వేయవద్దని అన్నారు. రాంగ్ రూట్ ప్రయాణం చేయరాదని కోరారు. రోడ్డు భద్రత పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఇతరులకు అవగాహన కలిగించాలని కోరారు. తర్వాత కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం కారు నడిపే వారికి సీటు బెల్ట్ ప్రాముఖ్యతను వివరించారు అలాగే ద్విచక్ర వాహనదారకు హెల్మెట్ ప్రాధాన్యతను వివరించారు. ప్రమాదాలు నివారించాలని తెలుపుతూ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో షేఫ్టీ ఇంచార్జ్ రఘునందన్ గౌడ్, షిఫ్ట్ ఇంచార్జి సురేందర్ రెడ్డి, రూట్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12న సమ్మె : కార్మిక సంఘాల జేపీసీ




**పాలమూరు సూర్య న్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న సమ్మె చేపట్టనున్నట్టు కార్మిక సంఘాల జేఏసీ ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సిఐటి కార్యాలయంలో జరిగిన ట్రేడ్ యూనియన్( జేఏసీ) నాయకుల సమావేశంలో సిఐటియు, టియుసిఐ, ఎన్‌టియుసి, ఏఐటీయూసీ, టిఎన్‌టియుసి, ఇండిపెండెంట్ నాయకులు పాల్గొని మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లు విబి రామ్జి చట్టము, జాతీయ విత్తన, విద్యుత్ సవరణ బిల్లుల రద్దుకై ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో ఉద్యోగులు, సకల కార్మికులు, రైతులు ,వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. సమ్మెను జయప్రదం చేసేందుకు ఈనెల27న సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లాసదస్సు నిర్వహిస్తున్నమని, యాజమాన్యాలకు సమ్మె నోటీసులు అందజేయాలని, బైక్‌ర్యాలీ, సుప్రభాత్ ర్యాలీ, జనరల్ బాడీ సమావేశాల రూపంలో విస్తృతంగా ప్రచారం చేయాలని నిర్ణయించారు. సమావేశంలో సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కమరలి, టియుసిఐ జిల్లా అధ్యక్షులు సాంబశివుడు, టియుసిఐ రాష్ట్ర నాయకులు సి.వెంకటేష్, చెన్నప్ప పాల్గొన్నారు.

# ఏఎనంలు జిల్లాలో భ్రూణ హత్యలపై కఠిన చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** జిల్లాలో మాతృ శిశు మరణాలు సంభవించకుండా మహిళలాల గర్భాశయ క్యాన్సర్‌ను అరికట్టాలని, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అన్నారు జిల్లాలో భ్రూణ హత్యలు, మహిళల గర్భాశయ క్యాన్సర్, మాతా శిశు మరణాలను నివారించాలని, ఈ బాధ్యత వైద్యులదేనని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. భ్రూణ హత్యలు, మాతా, శిశు మరణాలు, మహిళలకు గర్భాశ క్యాన్సర్ శిశువులకు వ్యాక్సిన్లు గ్రామీణ ప్రాంత వైద్య సేవలు ఇతర అంశాలపై వైద్యాధికారులతో శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధానసమావేశ మందిరంలో డిఎంహెచ? డాక్టర్ రవి నాయక్ తో కలిసి వైద్యులు, సూపర్వైజర్లు, ఏఎన?ంలు, ఇతర వైద్య సిబ్బందితో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలో 1000 మంది అబ్బాయిలకు 892 మంది బాలికల నిష్పత్తి మాత్రమే ఉందని, ఇంకా ముఖ్యంగా చారకొండ లింగాల మండలంలో 1000 మంది అబ్బాయిలకు 650 అమ్మాయిల నిష్పత్తి ఉందని ఇది తీవ్రంగా ఆందోళన చెందించే విషయమని, వైద్యులు సూపర్వైజర్లు ఏఎన?ంలు జిల్లాలో భ్రూణ హత్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల నుండి ప్రజలు ఎక్కువగా కర్నూలుకు వెళ్లి మరి అబార్షన్లు చేయిస్తున్నారనే సమాచారం ఉందని అలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా జిల్లా వైద్యశాఖను ఆదేశించారు. అబ్బాయిల నిష్పత్తి కంటే అమ్మాయిల నిష్పత్తి తగ్గుతే అది భావితరాలకు ప్రమాదకరంగా మారుతుందని అందుకు ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేసే పుట్టిన, పుట్టబోయే ఆడపిల్లల హత్యలపై అత్యంత కఠినంగా వ్యవహరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా జిల్లాలో 8 మాతృ మరణాలు, 58 శిశు మరణాలు గత సంవత్సరం నమోదయాయని ఈ నూతన సంవత్సరం నుండి జిల్లాలో ఏ ఒక్క మాతృ శిశు మరణాలు జరగకుండా వైద్యులు, సిబ్బంది గర్భిణీలకు సరైన అవగాహన కల్పించి పౌష్టికాహారం తీసుకునేలా, శిశు మరణాల సంఖ్య గణనీయంగా తగ్గించాలని అందుకు వైద్యులు, అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి పౌష్టికాహారం తీసుకునేలా చూడాలనికలెక్టర్ సూచించారు. మహిళలు గర్భం దాల్చినప్పటి నుండి డెలివరీ వరకువారికి సరైన సమయంలో తీసుకోవలసిన చికిత్సలు జాగ్రత్తలపై క్షేత్రస్థాయిలో సిబ్బంది అవగాహన కల్పించాలని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో మహిళల ఆరోగ్య విషయాల్లో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వైద్యులు అంకితభావంతో పనిచేయాలని, ఎటువంటి నిర్లక్ష్యానికి అవకాశం ఇవ్వరాదని తెలిపారు. ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే మరణాలు సంభవిస్తున్నాయనే భావన ప్రజల్లో ఉండరాదన్నారు. ముందస్తుగా ఆసుపత్రిలో చేరి, ఎక్కువ రోజులు చికిత్స తీసుకుంటున్నా మరణాలు సంభవించడం బాధాకరమన్నారు. ఇటువంటివి ఇక పునరావృతం కారాదన్నారు. వారికి పరిస్థితులకు అనుగుణంగా వైద్యం అందించాలని, అవసరమైతే ఇతర ప్రభుత్వ ఆసుపత్రులకు పంపించి మెరుగైన వైద్యం అందే విధంగా కృషి చేయా లన్నారు. శిశు మరణాల నివారణకు అవసరమైన వ్యాక్సిన్లు సకాలంలో వేయాలని సూచించారు. కార్పొరేట్? ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సదుపాయాలు ఉన్నాయని, ప్రజలకు నమ్మకం కలిగిం చాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. అదేవిధంగా పుట్టిన శిశువు రెండు సంవత్సరాల వరకు అందించే 13 రకాల వ్యాక్సిన్ లను క్రమ పద్ధతిన వ్యాక్సిన్లు అందజేసేలా సిబ్బంది వైద్యులు తల్లులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా మహిళలకు అవగాహన లేకపోవడంతో మహిళలకు సోకే అత్యంత ప్రమాదకరమైన గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్లను నివారించేందుకు జిల్లాలో ఉన్న పదివేల మంది 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల మధ్య గల బాలికలకు తప్పనిసరిగా వ్యాక్సిన్లు అందజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆరోగ్య విషయాల్లో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యులు అందుబాటులో ఉంటూ సరైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. డిఎంహెచ డాక్టర్ రవి నాయక్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కార్యక్రమాలను భ్రూణ హత్యలు, గర్భధార క్యాన్సర్, మహిళా శిశు మరణాలను ఈ సంవత్సరంలో జిల్లాలో ఎక్కడా జరగకుండా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అత్యంత పారదర్శకంగా సేవలందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. అదేవిధంగా 14 సంవత్సరాల బాలికల అందరికీ వ్యాక్సిన్లు అందించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఈ సందర్భంగా డిఎంహెచ్వో తెలిపారు. భ్రూణ హత్యలపై జిల్లాలో విస్తృతంగా అవగాహన కల్పించేలా అవగాహన గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు ఈ సమావేశంలో అదనపు డిఎంహెచ? తారా సింగ్, డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ భీమా నాయక్, డాక్టర్ రఫిక్, డాక్టర్ కృష్ణమోహన్ ,డాక్టర్ భరత్ రెడ్డి, ప్రపంచ వైద్య ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డాక్టర్ వషి , తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కాలేజీలో మెగా పేరెంట్స్ మీటింగ్లో విద్యార్థులకు అవగాహన



**పెబ్బేరు సూర్యన్యూస్:** పెబ్బేరుమున్సిపల్ కేంద్రంలో శుక్రవారం మెగాపేరెంట్‌మీటింగ్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ వారి ఆదేశానుసారంను ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భద్రాసేన్ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల తోపాటు అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు ప్రిన్సిపాల్ భద్రాసేన్ మాట్లాడుతూ. విద్యార్థులను రెగ్యులర్గా కళాశాలకు, గైరాజర్ కాకుండా పంపాలి. రోజువారికి చెడు మంచి అలవాట్లను గమనించాలని తెలిపారు, విద్యార్థుల చదువు యొక్క పరీక్షల ఉత్తీర్ణత శాతాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, లెక్చరర్స్ తో టచ్ లో ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు. మీ సహకారంతో ఇంకా విద్యార్థులకు మంచి చదువు నేర్పించి భవిష్యత్తు ఇవ్వగలమని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులతో ఈ క్రింది అంశాలను చర్చించి ఆచరణలో ఉంచాలని నిర్ణయించడం జరిగింది. విద్యార్థుల చదువులో, ప్రవర్తనలో మార్పులపై తల్లిదండ్రులతో చర్చించారు.విద్యార్థుల అలసత్వం సమస్యలు, క్రియాశీలక నిర్ణయాల కార్యక్రమాలపై తెలిపారు. తల్లిదండ్రుల భాగస్వామ్యం, తల్లిదండ్రులు బోధకుల మధ్య అవగాహన పెరుగుతుందని అన్నారు. విద్యార్థులలో మంచి ప్రవర్తనతో పాటు చదువుల పోటీ భావం పెరుగుతుంది. విద్యార్థులు ఎక్కడ వారి సమయాన్ని వృధాగా కోల్పోతున్నారని తెలుసుకోవాలి..విద్యార్థుల భావి జీవితంలో గురించి, ప్రతిష్టంగా అవగాహనతో నిర్మాణం చేపట్టే చర్యల గురించి అవగాహన నిర్ణయాలు తీసుకుంటాము.కళాశాలకు విద్యార్థులు రాకుంటే జరగబోయే నష్టాల గురించి అవగాహన గురించి తెలిపారు పెబ్బేరు తాసిల్దార్. మురళి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు వెళ్లి మంచిగా చదువుకొని విద్యావంతులు అయ్యి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆయన తెలిపారు. ఓటు హక్కు ఒక్కరు .విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు. రెవిన్య అధికారులు రాఘవేంద్రరావు విద్యార్థుల తల్లిదండ్రులు. పాల్గొన్నారు

# ఘనంగా శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్‌లో సామూహిక అక్షరాభ్యాసం



**కోయిలకొండ సూర్య న్యూస్:** వసంత పంచమి సందర్భంగా మండలంలో ఉన్న పారుపల్లి గ్రామపంచాయతీ లోని శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ లో సామూహికఅక్షరభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందని శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఫలితాలు తీసుకువచ్చినప్పుడే పాఠశాలకు గుర్తింపు ఉంటుందని తెలియజేశారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకొని పదవ తరగతి పరీక్షల్లో 10/10 ఉత్తీర్ణత సాధించినప్పుడే సమాజంలో గుర్తింపు ఉంటుందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులు బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో బంగారు భవిష్యత్తు ఉంటుందని చైర్మన్ సూచించారు. అంతకుముందు చిన్నారులతో అక్షరాభ్యాసం కార్యక్రమం చేపట్టారు. సరస్వతి దేవికి వైభవంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో, ప్రధానోపాధ్యాయురాలు సుహార, శ్వేత విద్యా మందిర్ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చిన్నారులలో అక్షర జ్ఞానం పెంపొందించాలి : అంకిల్ల సర్పంచ్ సంపత్



**కోయిలకొండ సూర్యన్యూస్:** అంగన్వాడిలో విధులు నిర్వహిస్తున్న చిన్నారులలో అక్షర జ్ఞానం పెంపొందించే విధంగా కృషి చేయాలని సర్పంచ్ సంపత్ తెలిపారు.వసంత పంచమి సందర్భంగా అక్షరభ్యాసం కోసం అంగన్వాడి విద్యార్థులకు పలక బలపం అందించి అంకిళ్ళ గ్రామ సర్పంచ్ నాలుగు అంగన్వాడి సెంటర్లలో విద్యను అభ్యసిస్తున్న శిశు విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమం చేపట్టారు.విద్యార్థులందరికీ పలక బలపంతో అక్షరాభ్యాసం చేయించిన సూపర్వైజర్ శ్రీమతి భాగ్యలక్ష్మి , అంగన్వాడి టీచర్లను శాలువాతో సర్పంచ్ సన్మానించారు. అశీకిళ్ళ గ్రామానికి మాడల్ అంగన్వాడి సెంటర్ ను మంజూరు చేయాలని సూపర్వైజర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్య తొలి మెట్టు : పూర్వ విద్యార్థులు



**కొత్తకోట సూర్యా న్యూస్ :** విద్యార్థుల జీవితంలో ఇంటర్మీడియట్ విద్య తొలి మెట్టని పూర్వ విద్యార్థులు ఎక్స్ ఆర్మీ కె. మహేష్, ఉమామహేశ్వరి (ఎస్?ఏ ఫిజిక్స్), నర్సింగ్ ఆఫీసర్ లక్ష్మి అన్నారు. శుక్రవారం కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూౌ విద్యార్థులు పెడదారిన వెళ్లకుండా ఇంటర్మీడియట్ చదువుల్లో రాణించి, ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత విద్య ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. క్రమశిక్షణ, కష్టపడి చదవడం ద్వారానే భవిష్యత్తు విజయవంతమవుతుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ కవిత ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి హాజరైనట్లు వారు తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థులను కళాశాల యాజమాన్యం శాలువా, మెమోటోతో సత్కరించింది. ఈ కార్యక్రమంలో కళాశాల మిత్ర బృందం సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బైరాపూర్ గందోత్సవంలో పాల్గొన్న సుంకిరెడ్డి. టాస్క్ సి ఓ ఓ. రాఘవేందర్ రెడ్డి



**వెల్దండ సూర్య న్యూస్.** మండల పరిధిలోని బైరాపూర్ గ్రామంలో సైదులు దేవుని దర్గా గందోత్సవంలో శుక్రవారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకి రెడ్డి. రాఘవేందర్ రెడ్డి. పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం. దర్గా కమిటీ సభ్యులు ఆయనను పూలమాల శాల్వలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మతసామరస్యానికి ప్రతికగా నిలిచే సైదులు దర్గా గందోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ముందు ముందు ఇలాంటి ఉత్సవాలు ఇంకా ఘనంగా జరుపుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కుందారం తండా సర్పంచ్. గన్యా నాయక్. పలుకు తండా సర్పంచ్ రమేష్ నాయక్. దర్గా కమిటీ సభ్యులు. మీనయ్య. జంగమ్మ ఐక్యత ఫౌండేషన్ సభ్యులు. చంద్రశేఖర్. రమేష్. వెంకటేష్. సైదులు. తదితరులు పాల్గొన్నారు

## గువ్వలోనిపల్లి గ్రామ సర్పంచ్ భర్తను పరామర్శించిన ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ



**ఉప్పునుంతల సూర్య న్యూస్ :** ఉప్పునుంతల మండలం గువ్వలోనిపల్లి గ్రామ సర్పంచ్ పానుగంటి శ్రీదేవి భర్త పానుగంటి నరసింహ ఇటీవల గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకుని స్వగ్రామానికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వారి స్వగ్రామానికి వెళ్లి సర్పంచ్ శ్రీదేవి దంపతులను పరామర్శించారు.ఈ సందర్భంగా నరసింహ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, త్వరితగతిన సంపూర్ణ ఆరోగ్యం పొందాలని ఆకాంక్షించారు. అనంతరం ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన పలు సూచనలు, మెలుకువలను తెలియజేశారు.

## ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వెయ్యాలి



**వెల్దండ సూర్య న్యూస్.** ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలని స్థానిక తహసిల్దార్ కార్తీక్ కుమార్ అన్నారు శుక్రవారం జాతీయ ఓటర్ దినోత్సవ పురస్కరించుకొని. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై మానవహారం నిర్వహించారు అనంతరం ఓటర్లు విద్యార్థులతో తహసిల్దార్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీఐ విష్ణువర్ధన్ రెడ్డి. ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి. ఎస్సై. కురుమూర్తి. ఉప సర్పంచ్. శ్రీను. సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్. వార్డు సభ్యులు. క్రిస్టల్. నాయకులు పుల్లయ్య. వివిధ పాఠశాల ఉపాధ్యాయులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డుపై జాగ్రత్తే కార్మికుడి ప్రాణ రక్షణ : జిల్లా ఎస్పీ సునిత రెడ్డి



**కొత్తకోట సూర్య న్యూస్:** రోడ్డు ప్రమాదాలు ఒక్క కుటుంబానికే కాకుండా సమాజానికే తీరని నష్టం కలిగిస్తాయని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాల్లో 'అరైవ్--అలైవ్' కార్యక్రమంలో భాగంగా 8వ రోజు శుక్రవారం కొత్తకోట మండలం అప్పారాల కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిశ్రమల ప్రాంతాల్లో పనిచేసే కార్మికులు, ఫ్యాక్టరీ ఉద్యోగులు, చెరుకు రవాణా చేసే వాహనాల డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. పరిశ్రమల ప్రాంతాల్లో భారీ వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో చిన్న నిర్లక్ష్యం కూడా ప్రమాదాలకు దారితీస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. వాహనాలను అధిక వేగంతో నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగంలో నిర్లక్ష్యం వంటి కారణాల వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆమె వివరించారు. విధులు ముగించుకుని కార్మికులు సురక్షితంగా ఇంటికి చేరడమే 'అరైవ్--అలైవ్' కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. అరైవ్--అలైవ్ కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు, మరణాలను తగ్గించడమే లక్ష్యంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. "ఉద్యోగం ఎంత ముఖ్యమోౌ ఆ ఉద్యోగి ప్రాణం అంతకన్నా విలువైనది. వేగం కాదు జీవితం గెలవాలి" అని ఎస్పీ సునిత రెడ్డి అన్నారు. అనంతరం ఎప్పుడూ హెల్మెట్ ధరించి వాహనం నడిపే టీవీ9 రిపోర్టర్ కురుమూర్తిని ఎస్పీ అభినందించారు ఈ కార్యక్రమంలో కొత్తకోట సీఐ రాంబాబు, ఎస్సై ఆనంద్, షుగర్ ఫ్యాక్టరీ మేనేజర్ రామారాజు, లీగల్ అడ్వైజర్ భాస్కర్, పోలీస్ సిబ్బంది, షుగర్ ఫ్యాక్టరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ



**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మున్సిపాలిటీలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం మరియు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని దేశభక్తి నినాదాలతో మార్మోగించారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివకుమార్ మాట్లాడుతూ, 1950 జనవరి 26న భారతదేశం రాజ్యాంగాన్ని స్వీకరించి ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందని గుర్తు చేశారు. రాజ్యాంగం మనకు హక్కులతో పాటు దేశం పట్ల బాధ్యతలను కూడా అప్పగించిందని తెలిపారు. గణతంత్రం అంటే కేవలం జెండా ఎగరేయడం మాత్రమే కాకుండా, అన్యాయంపై ప్రశ్నించడం, సమానత్వాన్ని కాపాడడం, దేశ భవిష్యత్తుకు బాధ్యత వహించడమేనని పేర్కొన్నారు. అలాగే భారత స్వాతంత్ర్య పోరాటంలో అగ్రగామిగా నిలిచిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి రోజున రావడం గర్వకారణమని అన్నారు. నాకు రక్తం ఇవ్వండి నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను అనే నేతాజీ పిలుపు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. నేతాజీ చూపిన త్యాగం. క్రమశిక్షణ. జాతీయ భావనను యువత అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల హక్కులు కాలరాయబడినప్పుడు రాజీపడకుండా పోరాడడమే నిజమైన దేశభక్తి అని, అదే భావనతో ఏబీవీపీ నిరంతరం విద్యార్థుల సమస్యలపై ఉద్యమిస్తోందని అన్నారు. దేశ ఐక్యత, జాతీయ గౌరవం, రాజ్యాంగ విలువల పరిరక్షణే ఏబీవీపీ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ గణతంత్ర దినోత్సవం మరియు నేతాజీ జయంతి సందర్భంగా ప్రతి యువత భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, త్రివర్ణ పతాకం కింద ఐక్యంగా నిలబడి, స్వాభిమానంతో కూడిన బలమైన వికసిత భారత నిర్మాణానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ టౌన్ సెక్రటరీ శివ, అరవింద్, వినీల్, కృష్ణ,రాముడు,ప్రసాద్ తో పాటు ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కృషి పట్టుదలతో విజయం : విద్యావేత్తల సూచన



**ఆత్మకూర్ /సూర్యన్యూస్:** కృషి పట్టుదలతో విజయం సాధించవచ్చని పలువురు విద్యావేత్తలు సూచించారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలో ఎన్వి రామన్పాఠశాల యందు ప్రముఖ మనోవిశ్లేషణ తత్వవేత్త మోటివేషనల్ స్పీకర్ శ్రీమతి బాలలత ఐఎఎస్చే విద్యార్థులకు భవిష్యత్తు విద్యా అవకాశాలు కెరియర్ గార్డెన్స్ పై ప్రేరణ తరగతులు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఒక నిర్దిష్టమైన ప్రణాళిక బద్ధంగా విద్యను అభ్యసిస్తే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతంలోని వారికి మంచి ఇంటర్మీడియట్ విద్యను అందించేందుకు ధనిక్ భారత్ విద్యా సంస్థలు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. భవిష్యత్తులో మంచి ఉన్నత ఐఎఎస్ అధికారులు కావాలనుకునే వారికి ప్రోత్సహిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధనిక్ విద్య విద్యాసంస్థల అధినేతలు వారి అభిప్రాయాలు తెలియజేశారు. కృషి పట్టుదలతో విద్యా సంస్థ స్థాపన పాఠశాల వ్యవస్థాపకులు శ్రీధర్గౌడ్ 1988లో ఎన్విరామన్ పాఠశాల తండ్రి గారు ఉపాధ్యాయులు కావడంతో మొగిలి రామన్ గౌడ్ పేరు మీద విద్యాసంస్థను కేవలం 20మంది రెసిడెన్షియల్ విద్యార్థులతో ప్రారంభించడం జరిగిందని. కొన్ని సంవత్సరాలపాటు పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను కార్పొరేట్ విద్యార్థులతో పోటీపడేందుకు దీటుగా పాఠశాలను ఏర్పాటు చేయాలని ఆలోచనతో ఇట్టి పాఠశాలను స్థాపించడం జరిగిందని ప్రస్తుతం ఉన్న పోటీ పరీక్షలకు అనుగుణంగా విద్యార్థులకు విద్యను అభ్యసించే విధంగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆన్సి శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులకు పోటీ పరీక్షల్లో ఆంగ్ల భాషను ప్రావీణ్యత పెంపొందించేందుకు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులను కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కు తీర్చుకోవడానికి పాదయాత్ర చేస్తున్న బండ్ల గణేష్ను కలిసిన డాక్టర్ పగిడాల శ్రీనివాస్



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** రాజకీయ పరిణామాల మధ్య పుట్టిన భక్తి సంకల్పం ఆ సంకల్పాన్ని నిలబెట్టుకున్న నడక ఇప్పుడు ప్రజల మనసులను ఆకట్టుకుంటోంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు అయిన సమయంలో ఆయన క్షేమంగా బయటకు రావాలని మనస్ఫూర్తిగా మొక్కుకున్న సినీ నిర్మాత బండ్ల గణేష్ మొక్కును తీర్చుకునే క్రమంలో షాద్?నగర్ నుంచి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం దర్శనార్థం పాదయాత్రగా బయలుదేరారు. ఈ పాదయాత్రలో బండ్ల గణేష్ అడుగడుగునా ప్రజల అభిమానాన్ని పొందుతున్నారు. లెక్కచేయకుండా మొక్కు మాట ను నిలబెట్టుకునే ఆయన సంకల్పం చూసి మార్గమధ్యంలో పలువురు భక్తులు, అభిమానులు సంఘీభావం తెలుపుతున్నారు.ఈ క్రమంలో కొల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ పాదయాత్రలో ఉన్న బండ్ల గణేష్?ను మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్కు తీర్చుకునే ఆయన సంకల్పాన్ని అభినందిస్తూ, పాదయాత్ర సాఫీగా సాగాలని, తిరుమల స్వామి అనుగ్రహంతో ఆయురారోగ్యాలు కలగాలని శుభాకాంక్షలు తెలిపారు. భక్తి విశ్వాసాలకు ఇది చక్కటి ఉదాహరణగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈ పాదయాత్ర భావోద్వేగాలతో పాటు సామాజిక చర్చకూ దారితీస్తోంది. రాజకీయ పరిణామాలు ఏవైనా సరే, దేవుడిపై నమ్మకంతో చేసిన మొక్కును తీర్చుకునే సంప్రదాయం మన సంస్కృతిలో ఎంత బలంగా ఉందో ఈ ఘటన మరోసారి చాటిచెప్పిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. బండ్ల గణేష్ పాదయాత్ర ఇప్పుడు చర్చంట్స్ నియంగా మారింది.

## జూనియర్ కళాశాలలో ఘనంగ ఆత్మీయ సమావేశ కార్యక్రమం



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు, విద్యార్థి తల్లిదండ్రులకు ఆత్మీయ సమావేశం ఏర్పరచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాలంటే ఇంటర్మీడియట్ ప్రధాన తొలి మెట్టు అని, ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణమైన మార్కులు సాధించి వారి జీవితానికి మంచి దారిని ఎంచుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చదువుపై ధ్యాస ఉంచి తల్లిదండ్రులకు ఒక గొప్ప పేరుని తెచ్చే దారిలో నడుచుకోవాలని వారు అన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులు కాలేజీ నుంచి ఇంటికి వచ్చిన తర్వాత వారిని చదువుకునే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, శ్రీరంగాపూర్ సర్పంచ్ మద్దిలేటి ,ఉపసర్పంచ్ భాష, వార్డు సభ్యులు,ఎస్సై హిమబిందు, తాసిల్దార్ రాజు ,జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# గురుకులాలలో నాణ్యమైన విద్య : కమిషనర్ మహమూద్ షేక్



**కల్వకుర్తి సూర్యన్యూస్:** గురుకులాలలో ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందిస్తుందని మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ తెలిపారు. శుక్రవారం కల్వకుర్తి మైనార్టీ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్లో 2026--2027 అకడమిక్ సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ పోస్టర్ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పోస్టర్ ను ఆవిష్కరించారు, ఉచిత నివాస విద్య, సౌకర్యాలు, అడ్మిషన్ విధానాలపై తల్లిదండ్రులకు, స్థానికప్రజల్లో అవగాహనకల్పించడం ముఖ్య ఉద్దేశ్యంమన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ కిరణ్మయి, చంద్రకళ, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,మాజీ కో ఆప్షన్ సభ్యుడు విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు ఏజాస్,బాలునాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మసూద్,ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు రేష్మబేగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు జమ్ముల శ్రీకాంత్, రెహానాబేగం ఉన్నారు.

# మున్సిపాలిటీలో ఒంటరిగానే పోటీ చేస్తాం

## - బిజెపి నాయకులు బంగ్లా లక్ష్యం కాంత్ రెడ్డి



**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని బిజెపి రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని రోడ్లు భవనాల అతిథి గృహం నందు విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు రాష్ట్ర అధిష్టానం సూచించిన విధంగా మున్సిపాలిటీలోని 10 వార్డులలో ఒంటరిగానే పోటీ చేస్తామని, ఆయన తెలిపారు. మున్సిపాలిటీ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సూరి, ఆనంద్ ,ఆంజనేయులు ,మాసన్న, విష్ణువర్ధన్ రెడ్డి, అశోక్ భూపాల్, రాము, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి పూజలు నిర్వహించిన శివ స్వాములు



**సింగపూర్ సూర్య న్యూస్;** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది భసవేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా స్వామివారికి అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. శ్రీ అది బసవేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ 20 సంవత్సరాలకు ఒకసారి వచ్చే వసంత పంచమి కాబట్టి చాలా విశేషకరమైన రోజు ఎలాంటి కోరికలు కోరుకున్న అమ్మవారు నెరవేరుస్తారు అని ఇందుమూలంగా స్వామివారికి అమ్మవారికి ఎంతో అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించడం జరిగిందని వారు మాట్లాడారు. శివ స్వాములు, భక్తులు ,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు



**సూర్య, వనపర్తి ప్రతినిధి** :నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ ముఖ్య అతిథిగా హాజరై నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని అన్నారు.యువత ఆయన ఆదర్శాలను అనుసరించి దేశభక్తి భావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, కేతూరి బుడ్డన్న, కదిరి మధు, శివ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నేతాజీకి ఘన నివాళులు అర్పించారు.

# ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరిస్తూ రోడ్డు ప్రమాదాలను నివారించండి

## - ప్రాణం పోతే తిరిగి రాదు రోడ్డు భద్రతా నియమాలు పాటిద్దాం

## - మద్యం సేవించి వాహనాలు నడపరాదు -క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా కేంద్రంలోని అభినందన గార్డెన్లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, ప్రమాదాలను నివారిస్తూ, ప్రాణ నష్టాన్ని తగ్గించాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పోలీసు శాఖ ప్రత్యేకమైన చర్యలను చేపడుతూ ప్రజలకు చేరువ కావాలని సూచించారు. ప్రజలు ప్రతి ఒక్కరూ వాహన నియమ నిబంధనలు పాటిస్తూ ఇతరులు పాటించే విధంగా ప్రోత్సహించాలని ఇతరులకు ప్రాణనష్టం జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఎక్కడైనా రోడ్డు ప్రమాదాలు జరిగితే వెంటనే వారికి సహాయం చర్యలు చేపట్టాలని, సహాయం చేసిన వారికి ప్రభుత్వం తరఫున 5000 రూపాయలు సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. సహాయక చర్యలు చేసిన వారికి ఎలాంటి ఇతర వేధింపు హై విట్ నెస్ అలాంటివి ఏమి ఉండవని సాధ్యమైనంత వరకు సహాయం చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని ఒకవేళ రోడ్డు ప్రమాదాలు జరిగితే జీవితాంతం ఆ కుటుంబానికి భారంగా ఉండే అవకాశం ఉంటుందని, కుటుంబం జీవన పరిస్థితి రోడ్డున పడే అవకాశం ఉందని కాబట్టి ముందస్తు రోడ్డు ప్రమాదాలు జరగకుండా సాధ్యమైనంతవరకు వాహనాలకు బ్యాక్ సైడ్ లో రేడియం స్టిక్కర్స్ వేయించుకోవాలని, వాహనదారులు స్పీడ్ వెళ్లకుండా నెమ్మదిగా వాహనాల నడపాలని, సైన్ బోర్డ్స్ గమనిస్తూ వెళ్లాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల జరక్కుండా డ్రైవర్ స్టీరింగ్ వద్ద, టూ వీలర్స్ కి రీడింగ్ మీటర్ వద్ద తల్లిదండ్రుల పోటోల స్టిక్కర్లు లక్ష వరకు ఇస్తానని వాటిని పోలీస్ శాఖ ట్రాన్స్పోర్ట్ శాఖ వాహనదారులకు కచ్చితంగా ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమం తర్వాత ప్రతి వాహనదారుడిలో మార్పు రావాలని, ఈ రోజు నుంచి మన రాష్ట్రంలో రోడ్డు ప్రమాదంలో ఒక్కరు కూడా చనిపోకుండా చూడాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను అని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి సంబంధిత అధికారులతో పాటు పోలీస్ శాఖ ట్రాన్స్పోర్ట్ అధికారులు ఒక్క జనవరి నెల నే కాకుండా సంవత్సరం మొత్తం రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పాఠశాల కళాశాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ... డిఫెన్సివ్ డ్రైవింగ్ తో ప్రమాదాలను తగ్గించవచ్చని ఒకవేళ ప్రమాదం సంభవించిన ప్రాణనష్టాన్ని తక్కువ చేసేలా డిఫెన్సివ్ డ్రైవింగ్ ను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని వాటిని పాటించేలా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు జిల్లా పోలీసు శాఖ కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలను ఇవ్వవద్దని, 18 సంవత్సరాలు నిండని వారికి వాహనాలు నడిపే శక్తి ఆత్మస్థైర్యం మెలుకువలు ఉండవని తెలిపారు. సరైన సమయంలో లైసెన్స్ ని పొంది వాహనాలను నడపాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, లాంటివి జరగకుండా చేయకుండా ఉండాలని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు బారినపడి మరణించిన కుటుంబాలకు పోలీస్ శాఖ ప్రత్యేక సేవలు ఈ సంవత్సరం నుండి అమలు చేయడం జరుగుతుందని ఎవరైనా రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబ సభ్యులకు ఇంటి దగ్గరికి వెళ్లి వారికి కావాల్సిన డాక్యుమెంట్స్, ఎఫైర్ కాఫీలు ఇతర సదుపాయాలు ఇంటి దగ్గరనే సమకూరుస్తామని అలాంటివి ఇప్పటినుండి ఏర్పాటు చేస్తామని తెలిపారు. నారాయణపేట జిల్లాలో రోడ్డు ప్రమాదాల వెంటనే గుర్తించి సత్వర సేవలందించడానికి ప్రత్యేక హార్ట్ లైన్ ఒకటి సెల్ ఫోన్ నంబర్ను ప్రవేశపెట్టడం జరుగుతుందని రోడ్డు ప్రమాదాలు గుర్తిస్తే వెంటనే ఈ నెంబర్ సమాచారం ఇస్తే సత్వర సేవలు అందించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ప్రాణం పోతే తిరిగి రాదని వాహన నియమ నిబంధనలు పాటిస్తూ ప్రజలు వాహనాలు నడపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు రోడ్డు భద్రత నియమాలకు సంబంధించిన వాల్పోస్టర్ ఆవిష్కరించారు అనంతరం ప్రజలతో యువకులతో కలిసి రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, పోలీసు అధికారులు డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్ అండ్ బీ ఎస్. ఈ రమణయ్య, సీఐ లు శివశంకర్ రామ్ లాల్, భగవంత్ రెడ్డి, సైదులు, ఎస్సై వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు కళాశాల, పాఠశాల విద్యార్థులు, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు, డ్రైవర్లు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు పోలీసు సిబ్బంది పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ దేవస్థానం కల్యాణ మండపానికి 60 లక్షలు ప్రకటించిన మంత్రి జూపల్లి



**పెద్దకొత్తపల్లి / కొల్లాపూర్** పట్టణంలోని 7వ వార్డులో ఉన్న శ్రీకృష్ణ దేవస్థానాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకరించాలని స్థానికులు కోరగా, ఆలయ కల్యాణ మండపం నిర్మాణానికి రూ.60 లక్షల నిధులు మంజూరు చేస్తానని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఈ ప్రకటనతో ఆలయ భక్తులు, వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఆలయాన్ని దర్శించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ, దేవాలయాలు ప్రజల ఆధ్యాత్మిక కేంద్రాలే కాక సామాజిక సమైక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. శ్రీకృష్ణ దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కల్యాణ మండపం నిర్మాణం పూర్తయితే భక్తులకు, గ్రామస్తులకు మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు. నక్క ఖాదరయ్య ఇంటి నుంచి సోమశిల గండి వరకు ఉన్న రహదారి మార్గాన్ని మంత్రి పరిశీలించారు. ఈ మార్గంలో ఉన్న సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కారం చూపిస్తామని స్థానికులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మాజీ కౌన్సిలర్ బరిగేల శ్రీలక్ష్మి వేణుగోపాల్ యాదవ్, 7వ వార్డు సోషల్ మీడియా ప్రతినిధి దాసరి సాయి కుమార్ యాదవ్, 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి మంత్రి ప్రకటించిన నిధులు కొల్లాపూర్ పట్టణానికి మరో మైలురాయిగా నిలుస్తాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్యానికి బలం : తాసిల్దార్ శ్రీనివాసులు

## - విద్యార్థి దశనుండే ఓటు విలువ తెలుసుకోవాలి : ఎంఈఓ శ్రీనివాసరెడ్డి



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దకొత్తపల్లి మండలం కేంద్రంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగిన సమావేశంలో తాసిల్దార్ ఎం. శ్రీనివాసులు మాట్లాడుతూ18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు, యువతి తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి. ఎలాంటి భయం లేకుండా, నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవడమే నిజమైన ప్రజాస్వామ్యానికి బలమవుతుంది. ఓటు వేయడం మన హక్కు మాత్రమే కాదు, బాధ్యత అనిస్పష్టం చేశారు. ఓటు ద్వారా దేశం, రాష్ట్రం, గ్రామ భవిష్యత్తును నిర్ణయించగలమని ఆయన పేర్కొన్నారు. మండల విద్యాధికారి (ఎంఈఓ) శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,విద్యార్థుల దశ నుంచే ఓటు విలువను తెలుసుకోవాలి. 18 ఏండ్లు నిండగానే ఓటరు నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలి. ఓటు హక్కుపై అవగాహన పెంపొందితేనే మంచి నాయకత్వం వెలుగులోకి వస్తుంది అని అన్నారు. యువత ముందుకు వచ్చి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ర్యాలీ సందర్భంగా ఓటు మన హక్కు ప్రజాస్వామ్యానికి శక్తి, నిర్భయంగా ఓటు వేయండి దేశ భవిష్యత్తు నిర్మించండి వంటి నినాదాలు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ ఓటరు దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

## అంగన్వాడి సెంటర్లో చిన్నారులకు అక్షరాభ్యాసం



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్;** మండల కేంద్రంలోని రెండవ అంగన్వాడీ సెంటర్‌లో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచు మద్దిలేటి యాదవ్, ఉపసర్పంచ్ కళ్యాణికారి ఖాజా, అంగన్వాడీ సూపర్వైజర్ వినోద హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ కైసర్ బేగం మాట్లాడుతూ కేంద్రాల్లో చిన్నారులకు మంచి పోషకాహారాలను అందించడంతోపాటు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సహదేవుడు, అంగన్వాడి టీచర్లు కైసర్ బేగం, కవిత, శాంతాబాయి, మంజులరాణి, రాధా, ఆష వర్కర్ కల్పన, ఆయాలు, తల్లులు చిన్నారులు ఉన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



**కృష్ణ సూర్యన్యూస్:** వసంతపంచమి దినోత్సవ పురస్కరించుకొని మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఢీశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. అంతకుముందు ముఖ్య అతిథులు మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్,పీఆర్టీయుటీఎస్ సంఘం జిల్లా అధ్యక్షులు వై.జనార్ధన్ రెడ్డి, సర్పంచ్ బాల్ రాజ్, ఏ ఏ పీ సి చైర్ పర్సన్ జయమ్మ ఆధ్వర్యంలో 1998-99 సంవత్సరం పూర్వ విద్యార్థుల సమక్షంలో పంచమి సందర్భంగా పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన చేసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆనంతరం విద్యార్థులకు అక్షర అభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యతోనే ప్రగతి సాధ్యమన్నారు. విద్యార్థులకు వసంత పంచమి విశిష్టతను, ప్రాముఖ్యత వివరించారు. ఆనంతరం ముఖ్య అతిథులకు పాఠశాల బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్, కిషోర్ కుమార్,ఉప సర్పంచ్ రంగమ్మ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం , విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు రుణమాఫీ చెక్కుల పంపిణీ



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** అమరచింత మండల కేంద్రంలో శుక్రవారం రాష్ట్ర పశుసంవర్ధక క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ,అమరచింత పర్యటనలో భాగంగా సుమారు 67.02 లక్షల రుణమాఫీ చెక్కులను చేనేత శాఖ ఏడి గోవిందయ్య ,బ్యాంకు మేనేజర్ రామకృష్ణా లతో కలిసి చేనేత కార్మికులు ఒగ్గు రామలింగం, సత్యన్న, శ్రీధర్ లకు అందజేశారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. చెరువు ఆధునికీకరణకు భూమి పూజ అమరశింత పట్టణ సమీపంలోని అమరచింత పెద్ద చెరువుకు ఆధునికరణ నిమిత్తం 3 కోట్ల 14 లక్షల రూపాయల పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేశం నాగరాజు గౌడ్, మండల అధ్యక్షులు మహేందర్, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని చౌడూరు గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ సునీత ఆంజనేయులు అండర్ డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మణ్, సుదర్శన్,రామకృష్ణ గౌడ్,ఎండి షబిల్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఎన్నో ఏళ్ల కల ప్రజాపాలన సీఎం నాయకత్వంలో నెరవేరినది

### - పేద ప్రజల సొంతింటి కల ప్రజా పాలనలో సీఎంతో సాధ్యమైనది

### - నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ఇందిరమ్మ రాజ్యం ఏర్పడింది ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**ధరూర్ సూర్య న్యూస్:** మండలం పరిధిలోని మన్నపురం గ్రామంలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.మండల పరిధిలోని మన్నపురం గ్రామంలో బండారి రవి మంజూరు కావడం జరిగినది నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది.నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు.ఎమ్మెల్యేకి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో భాగంగా ధరూర్ మండల పరిధిలోని మన్నపురం గ్రామంలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం జరిగినది. నేడు ఇల్లు పూర్తి నిర్మాణం చేసుకొని ప్రారంభించుకోవడం జరిగినది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది.గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 1500 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు.ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రాని వారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం శ్రీ రేవంత్ రెడ్డికి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరఫున ధన్యవాదాలు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళు గా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎంకి మంత్రికి మా ఎమ్మెల్యేకి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్ మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి దర్శిలీ , డి.వై రామన్న, రంగస్వామి, గోపి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**కృష్ణ సూర్య న్యూస్:** జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని కున్సి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆనంతరం విద్యార్థులు, పాఠశాల బృందం ప్రతిజ్ఞ చేశారు. అదేవిధంగా పంచమి సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సురేష్, మాజీ సర్పంచ్ సోమ శేఖర్ గౌడ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమన్ని మతం, జాతి, కులం, వర్గం, భాష ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా నిర్భయంగా దేశ పౌరులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ ఆదర్శాలే దేశానికి దిశానిర్దేశం: అయిజలో బీజేపీ నేతల ఘన నివాళులు

**ఐజ సూర్య న్యూస్ :** దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి (పరాక్రమ్ దివస్) వేడుకలను అయిజ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి నేతృత్వంలో పాత బస్టాండ్ సమీపంలోని పార్టీ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నేతాజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ మీరు నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను అనే నినాదంతో భారత యువతలో దేశభక్తిని రగిలించిన మహనీయుడు నేతాజీ అని కొనియాడారు. బ్రిటీష్ పాలనకు గట్టి సవాల్ విసిరిన ఆయన చూపిన క్రమశిక్షణ, త్యాగం నేటికీ దేశానికి దిశానిర్దేశం చేస్తున్నాయని తెలిపారు. నేతాజీ ఆశయాల సాధన కోసం ప్రతి భారతీయుడు కృషి చేయాలని, ఆయన బాటలోనే బీజేపీ పయనిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలింగ్ సభ్యులు ప్రదీప్ కుమార్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, అంజి, రాజు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడంలో రిటర్నింగ్ అఫీసర్లదే కీలక పాత్ర

### - ఎన్నికల నిబంధనలు రిటర్నింగ్ అధికారికి క్షుణ్ణంగా తెలిసి ఉండాలి

### - ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**సూర్య, వనపర్తిప్రతినిధి :** త్వరలో జరుగబోయే పురపాలక ఎన్నికలు సజావుగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడంలో రిటర్నింగ్ అధికారి కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. అందుకే ప్రతి రిటర్నింగ్ అధికారి ఎన్నికల నిబంధనలు క్షుణ్ణంగా అర్థం చేసుకొని ఏమైనా అనుమానాలు ఉంటే ఇక్కడే నివృత్తి చేసుకోవాలని ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్ ద్వారా రిటర్నింగ్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ మున్సిపల్ ఎన్నికలు రాజకీయ పార్టీల గుర్తుతో ఉంటాయని, రిటర్నింగ్ అధికారులు చాలా జాగ్రత్తగా తమ విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ ప్రక్రియలో చాలా అనుమానాలు వస్తుంటాయని, అభ్యర్థులకు గుర్తులు ఏవిధంగా కేటాయించాలి, క్రమ సంఖ్య ఎలా ఉండాలి వంటి అనుమానాలు వస్తాయి అనుమానంతో తప్పులు చేయకుండా నిబంధనల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని రిటర్నింగ్ ఆఫీసర్లకు వివరించారు. అనేక ఉదాహరణలతో కలెక్టర్ రిటర్నింగ్ అధికారులకు అవగాహన కల్పించారు.నామినేషన్ వేసేందుకు వచ్చిన ప్రతి పోటీ దారుకి ఎన్నికల్లో పోటీ చేసే విధంగా అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.నామినేషన్ వేసేందుకు వచ్చిన అభ్యర్థి తో పాటు ప్రతిపాదకుడు, మరో వ్యక్తి కలిపి ముగ్గురిని రిటర్నింగ్ అధికారి గదిలో అనుమతించాలని సూచించారు.నామినేషన్ సరిగ్గా ఇచ్చేవిధంగా అవగాహన కల్పించాలని నామినేషన్ పత్రంలో ఏమైనా తప్పులు, లోపాలు ఉంటే పరిశీలించి నోటీస్ ఇవ్వాలని సూచించారు. జనరల్ కేటగిరీ వారు పోటీ చేసేందుకు 2500లు ఎస్సి, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం రాయితీ ఉంటుందన్నారు. పోటీచేసే అభ్యర్థుల పేర్లు సంబంధిత మున్సిపాలిటీ ఓటరు జాబితాలో ఉండాలని అన్నారు. నామినేషన్ పత్రాలు స్వీకరించే రోజు నుంచి స్క్రుటిని, విత్డ్రా, గుర్తులు కేటాయింపు వరకు ప్రతిచోట రిటర్నింగ్ అధికారి తీసుకోవాల్సిన బాధ్యతలు, ఎన్నికల నిబంధనల పై అవగాహన కల్పించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, వనపర్తి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆత్మకూరు, అమర్చింత, కొత్తకోట, పెబ్బేరు మున్సిపల్ కమిషనర్లు, శిక్షణ నోడల్ అధికారి రామ మహేశ్వర్ రెడ్డి, ట్రైనర్ శ్రీనివాసులు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
24 జనవరి 2026

## నూతన బ్యాంక్‌ను ప్రారంభించిన ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే విజేయుడు



**ఇటిక్యాల సూర్యాన్యూస్:** అల్లంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో ప్రజల బ్యాంకింగ్ అవసరాలను తీర్చే దిశగా మరో కీలక అడుగు పడింది. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ప్రత్యేక సహకారంతో మంజూరైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్?ను ఎంపీ డాక్టర్ మల్లు రవి, అల్లంపూర్ శాసనసభ్యులు విజేయుడు తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ బ్యాంక్ ప్రారంభంతో ఎర్రవల్లి గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు సులభమైన, అందుబాటులో ఉన్న బ్యాంకింగ్ సేవలు లభించనున్నాయి. గ్రామీణ ఆర్థికాభివృద్ధికి ఇది మరింత ఊతమివ్వనుందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జి మధుసూదన్ రెడ్డి, ఆర్ ఎం, డీజీఎం ,బ్యాంక్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.బి

## గ్రామపంచాయతీ నిధుల ద్వారానే గ్రామ అభివృద్ధి సాధ్యం : జిల్లా కలెక్టర్



**కోయిలకొండ సూర్యన్యూస్:** గ్రామ పంచాయితీకి వచ్చే నిధుల ద్వారానే గ్రామాభివృద్ధిని చేసు సుకోవాలని కలెక్టర్ విజయేంద్ర బోయిని తెలిపారు. శుక్రవారం ఆమెమండలంలోని జమాల్పూర్ గ్రామంలో పర్యటించి, గ్రామంలో ఉన్న అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీటిని ప్రజలు త్రాగాలని సూచించారు. మిషన్ భగీరథ నీటితోనే ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. గ్రామంలో ఉన్న త్రాగునీ టి ట్యాంకిని శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. అనంతరం రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపాజి. గ్రామ సర్పంచి సంధ్యారాణి నరేష్. యాదయ్య. శ్రీనివాసులు .రమేష్. కొండయ్య బాలయ్య. వెంకటయ్య. రాములు. తదితరులు పాల్గొన్నారు.

## తండాలో ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎంపీ డీకే అరుణ



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం రామస్వామి గుట్ట తండా గ్రామంలో ఆర్‌ఓప్లాంట్ త్రాగునీటి శుద్ధి కేంద్రాన్ని శుక్రవారం మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ప్రారంభించారు. ఎంపీ అరుణ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రామస్వామి గుట్ట తండా ప్రజలకు ఇచ్చిన మొదటి హామీ అమలు కావడం సంతోషంగా ఉందని ఎంపీ డీకే అరుణ అన్నారు. గ్రామాభివృద్ధికి భవిష్యత్ మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామ ప్రజల తరుపున సర్పంచ్ అందజేసిన వినతి పత్రం ద్వారా కోరిన సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ, హై మస్ట్ లైట్స్ లాంటి అభివృద్ధి పనులకు సంబంధించి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని,మౌలిక సదుపాయాల కల్పన చేసుకుందామని అన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే సురక్షితమైన మంచి నీటిని త్రాగాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం,పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆరోగ్యంగా ఉంటేనే ఏపని అయినా సమర్థవంతంగా చేయగలమని,ప్రతి ఒక్కరు ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

## ఉపాధి హామీ చట్టం పేరు మార్పు కుట్ర - పేదల హక్కులపై కేంద్ర ప్రభుత్వ దాడి

- గాంధీ పేరు తొలగించడం కోట్లాది పేదలకు అవమానం
- ఉపాధి హామీ చట్టం పేరు మార్పు సరికాదని స్పష్టం
- నిధుల కోతలు, బకాయిలతో ఉపాధి హక్కు బలహీనత
- తాడూరులో ఉపాధి హామీ కూలీలతో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**ఉప్పునుంతల సూర్యన్యూస్:** ఉపాధి హామీ చట్టం పేరు మార్చడం సరికాదని, మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా చారిత్రాత్మక ఉపాధి చట్టాన్ని బలహీనపరచే ప్రయత్నం జరుగుతోందని డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తీవ్రంగా విమర్శించారు. ఉప్పునుంతల మండలం తాడూరు గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామీణ పేదల చెమటతో నడిచే ఉపాధి హామీ చట్టం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం గాంధీజీకి మాత్రమే కాదు, దేశంలోని కోట్లాది గ్రామీణ పేదలకు చేసిన ఘోర అవమానమని ఆగ్రహం వ్యక్తం చేశారు.వికసిత్ భారత్ -- రోజ్?గార్ మరియు అజీవికా మిషన్ (గ్రామిన్) (ఎదీ-+=ూవీ+)--2025 పేరుతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించడం, బకాయిలు పెంచడం, పనిదినాల్లో కోతలు విధించడం ద్వారా గ్రామీణ ఉపాధి హక్కును కేంద్ర ప్రభుత్వం బలహీనపరుస్తోందని ఆరోపించారు.ఉపాధి హామీ చట్టం పేదలకు భరోసా కల్పించిన చారిత్రాత్మక చట్టమని, దానిని నిర్వీర్యం చేయాలనే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. పేదల కూలి హక్కుల కోసం చివరి వరకూ పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, రాజీవ్ పంచాయతీ రాజ్ సంఘటన్ కన్వీనర్ శత్రు నాయక్, మండల నాయకులు నర్సింహారెడ్డి, ఉప్పునుంతల సర్పంచ్ శ్రీనివాసులు, విజేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మెడమోని భాస్కర్, ఇంచార్జీ అంతటి శేఖర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ తిరుపతయ్య యాదవ్, మండల శివ స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రజలంతా సమానమే

- పార్టీలకతీతంగా పని చేద్దాం
- గ్రామాల్లో సర్వోత్తముఖాభివృద్ధి సాధిద్దాం
- సర్పంచుల శిక్షణ ముగింపులో ఎమ్మెల్యే. మేఘా రెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి** :గ్రామాలలోని ప్రజలందరూ మనకు సమానమేనని పార్టీ లకతీతంగా పనిచేసి గ్రామాలలో సర్వోతో ముఖాభివృద్ధి సాధించాలని వనపర్తి ఎమ్మెల్యే. తూడి మేఘారెడ్డి అన్నారు. గత ఐదు రోజులుగా వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఖిల్లా ఘణపు రం, పెద్దమందడి, కొత్తకోట, మదనాపురం, అమరచింత, ఆత్మకూర్, గోపాల్పేట మండలం సంబంధించిన 133 మంది సర్పంచులకు. వనపర్తి శివారులోని (ఇజ) యూత్ ట్రైనింగ్ సెంటర్లో కొనసాగుతున్న శిక్షణకార్యక్రమం ముగింపు సమావేశానికి శుక్రవారం ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు.శిక్షణ తరగతులకు వచ్చిన సర్పంచులందరికీ ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు.గ్రామాల్లో నెలకొనే పరిసరాల పరిశుభ్రత, తాగునీటి సమస్య, వీధి దీపాల ఏర్పాట్లు, మురికి కాలువలో ఏర్పాటు పరిశుభ్రత, కరెంటు ట్రాన్స్ఫార్మర్లు, లాంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని ఆయన సూచించారు. గ్రామాల్లో చేపట్టే ప్రతిపనిలో వార్డు సభ్యులను భాగస్వాములు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. నిర్వహించే గ్రామ సభల్లో సంబంధిత అధికారులందరినీ హాజరయ్యాలా చూడాలని ఎమ్మెల్యే సూచించారు.గ్రామ వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామస్థాయిలోని ఆరోగ్య కేంద్రాల్లో అన్ని మందులు నిల్వ ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత సర్పంచులు లేదని ఆయన పేర్కొన్నారు. రైతులకు సంబంధించి భీమాకు కావలసిన వివరాలను ప్రతి ఒక్కరి పొందుపరచాలని వ్యక్తికి ఏదైనా జరిగినప్పుడు మాత్రమే మనం హడావిడిగా అన్ని పత్రాలను జమ చేసేందుకు ఇబ్బంది పడకుండా ముందుగానే భీమాకు సంబం ధించిన వివరాల న్నింటినీ సంబంధిత శాఖ అధికారులతో పొందుపరిచేలా చూడాలన్నారు. భూవివరాలకు సంబంధించి ఏదైనా మార్పిడి జరిగినప్పుడు వెంటనే వారి వివరాలను అప్డేట్ చేసేలా చూడాలని,లేదంటే రైతు భరోసా లాంటి పథకాలలో ఇబ్బందులు పడతారని ఆయన పేర్కొన్నారు. గ్రామాలలో మహిళా సమైక్య భవనాల నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు స్థల సేకరణ చేయాలని అందుకు సంబంధించి ఎమ్మెల్యేగా నేను భవనాలను మంజూరు చేయిస్తానన్నారు. శిక్షణను పొందిన సర్పంచులందరికీ ఎమ్మెల్యే ద్రౌపత్రాలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య, డిఎల్పీఓ. రఘునాథ్ రెడ్డి, డిపీఓ. చక్రవర్తి, రాజు ఆయా మండలాల ఎంపీడీవోలు, గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు : ఎమ్మెల్యే



**నవాబుపేట్ సూర్యన్యూస్:** దేశాభివృద్ధికి పల్లెలే పట్టుకొమ్మలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కారుకొండ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనంను,సమగ్ర భవిత భవనంను గ్రామ సర్పంచ్ సంతోషి ,మండల నాయకులతో కలిసి ఆయన ప్రారంభించి, 16కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితోనే దేశ ప్రగతి ముడిపడి ఉంటుందని, అందుకు గ్రామాలలో అందరూ కలిసికట్టుగా పనిచేసి గ్రామాభివృద్ధికి పాటుపడాలని ఆయన అన్నారు. తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జయరాం నాయక్, ఏఎంసీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, నాయకులు రామచంద్రయ్య, నీలకంఠ, నరేష్, ప్రేమ్ చంద్, కొల్లూరు ఖాజా, బక్క బాలయ్య, శేఖర్‌రెడ్డి,శంకర్, ఆర.రామాంజ నేయులు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట టౌన్, అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757